



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 07-11-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 43 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## నా యాత్ర.. నా ప్రయాణం ప్రజల కోసమే



అమరావతి: దేశ రాజకీయాల్లోనే ఓ సంచలనం సృష్టించిన చరిత్రాత్మక 'ప్రజా సంకల్ప యాత్ర' చేపట్టి నేటితో సరిగ్గా నాలుగేళు పూర్తయ్యింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. "ప్రజా సంకల్ప యాత్రకు తొలి అడుగు పడి నేటికి నాలుగేళ్లు. నాడు నేడూ నా యాత్ర, నా ప్రయాణం ప్రజల చేత, ప్రజల వల్ల, ప్రజల కోసమే. మీ అందరి ఆత్మీయతలు, నమ్మకం, అనురాగాలతో ఈ యాత్ర కొనసాగుతోందని" సీఎం వైఎస్ జగన్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## పెట్రో ధరలపై సరైన సమయంలో నిర్ణయం

### ఏపీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



అమరావతి: పెట్రో ధరలపై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని ఏపీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ప్రజలకు మేలు చేకూర్చేలా మంచి నిర్ణయమే తీసుకుంటామని తెలిపారు. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. మరోవైపు, పెట్రో ధరల భారాన్ని తగ్గించాలంటూ రాష్ట్ర ప్రభుత్వంపై విపక్షాల నుంచి తీవ్ర స్థాయిలో ఒత్తిడి ఎదురవుతోంది.

ఇప్పటికే భాజపా పాలిత రాష్ట్రాలు వ్యాట్‌ను తగ్గించగా.. తెలుగు రాష్ట్రాలు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఏపీ ప్రభుత్వం ఎంత మేరకు తగ్గిస్తుందనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీలోనే ఇంధన ధరలు అధికంగా ఉన్నాయి. విజయవాడలో లీటరు పెట్రోల్ ధర రూ.110.35 కాగా.. డీజిల్ ధర 96.44గా ఉంది. ఇకపోతే, హైదరాబాద్‌లో లీటరు పెట్రోలు రూ.108.20, డీజిల్ రూ.94.62 చొప్పున విక్రయిస్తున్నారు.

### ప్రజా సంకల్పయాత్రకు నాలుగేళ్లు ...

## అన్ని నియోజక వర్గాల్లోనూ పాదయాత్రలు

- ఉపాధి హామీ పథకం క్రింద రాష్ట్రానికి 1.83 కోట్ల అదనపు పనిదినాలను కేటాయించిన కేంద్రం
- ఐఎన్ఎస్-విశాఖపట్నం యుద్ధ నౌక త్వరలో ప్రారంభం
- విధి నిర్వహణలో మరణించిన వీరజవాన్ కుటుంబానికి తోడుగా ప్రభుత్వం, ప్రజలు
- మిషన్ యూత్ లో భాగంగా కాశ్మీర్ లో 4200 క్లబ్స్ ఏర్పాటు
- బలపడుతున్న ఇండియా-భూటాన్ వ్యాపార ఒప్పందాలు
- సామాజిక మాధ్యమాలు వేదికగా ఎంపీ (రాజ్యసభ)విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు నాడు ప్రతిపక్ష నేత హోదాలో చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర నాలుగేళ్ల పూర్తి చేసుకుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రదాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. శనివారం ట్విట్టర్, ఫేస్ బుక్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. దృఢమైన సంకల్పబలంతో ప్రపంచంలో ఏ ఇతర రాజకీయనేత చేయని విధంగా రికార్డు స్థాయిలో 341 రోజులు 3648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల మనస్సు గెలుచుకున్నారని ఫలితంగా ప్రజలు తమ అభిమాన నేతకు రికార్డు స్థాయిలో విజయాన్నందించి ముఖ్యమంత్రిని చేసారని అన్నారు. మరువలేని మరోయజ్ఞంగా సాగిన పాదయాత్రను గుర్తుచేసుకుంటూ రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లోనూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాదయాత్రలు చేపట్టారని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రబుత్వం సమర్దవంతంగా అమలు చేస్తోందని, అన్నారు. 2021-22 సంవత్సరానికి ఏపికి రెండు విడతల్లో కేటాయించిన 21.67 కోట్ల పనిదినాలను పూర్తిగా వినియోగించుకుందని దీంతో తాజాగా మరో 1.83 కోట్ల అదనపు పనిదినాలను కేంద్రం మంజూరు చేసిందని తెలిపారు. విశాఖపట్నంలో డిశంబర్ 4న జరిగే నేవీడే వేడుకల్లో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్ర జగన్మోహన్ రెడ్డిని తూర్పునావికాదళాధికారులు ఆహ్వానించారు. ఏపి ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ పేరుతో నిర్మిస్తున్న యుద్ధనౌక ఐఎన్ఎస్ విశాఖపట్నం ను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా వంటనూనెల ధరల తగ్గడంతో పేద మద్యతరగతి కుటుంబాలకు ఉపశమనం లభించిందని అన్నారు. పాం ఆయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్ లపై దిగుమతి సంకాలు హేతుబద్దీకరణ చేయడం, స్టాక్ పరిమితి విధించడం మెదలగు చర్యలు ఫలితంగా వంటనూనెల ధరలు తగ్గాయని అన్నారు. హిమాచల్ ప్రదేశ్ సరిహద్దుల్లో విధి నిర్వహణలో ఉన్న సమయంలో మంచు చరియలు విరిగిపడి మృతి చెందిన చిత్తూరు జిల్లా బంగారు వాండ్లపల్లెకు చెందిన ఆర్మీ జవాన్ కీర్తిక్ కుమార్ రెడ్డి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన జవాన్ కుటుంబానికి ఈ క్లిష్ట

తరువాయి 2లో..

### 13, 14, 15 వ తేదీల్లో తిరుమలలో

## వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



తిరుమల: ఈ నెల 13, 14, 15వ తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. తిరుపతిలో ఈనెల 14న దక్షిణాది రాష్ట్రాల సీఎంల భేటీ దృష్ట్యా.. వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ప్రొటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే మూడ్రోజుల పాటు దర్శన టిక్కెట్లను టీటీడీ జారీ చేయనుంది. ఈనెల 14న తిరుపతిలో 29వ సదరన్ జోనల్ కౌన్సిల్ కార్యక్రమం (దక్షిణాది రాష్ట్రాల సదస్సు) జరగనుంది.

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అధ్యక్షతన జరిగే ఈ సదస్సుకు ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్‌దీవులు, లక్షద్వీప్ లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొంటారు.

### భారత్ బయోటెక్ సీఎండీ కృష్ణ ఎల్లకు

## విశిష్ట పురస్కారం




విజయవాడ : 2021 ఏడాదికి డాక్టర్ రామినేని ఫౌండేషన్ పురస్కారాలు ప్రకటించారు. భారత్ బయోటెక్ సీఎండీ డా. కృష్ణ ఎల్ల, జేఎండీ సుచిత్ర ఎల్లకు విశిష్ట పురస్కారం లభించింది. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం, నిమ్స్ ప్రొఫెసర్ డా.దుర్గా పద్మజ, ప్రముఖ సినీ పాత్రికేయుడు ఎస్.వి.రామారావులకు రామినేని ఫౌండేషన్ విశేష పురస్కారం దక్కింది.

త్వరలో ఈ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రామినేని ఫౌండేషన్ కన్వీనర్ పాతూరి నాగభూషణం వెల్లడించారు. రామినేని ఫౌండేషన్ 2020 అవార్డులను గతంలో ప్రకటించామని.. లాక్‌డౌన్ ఆంక్షల వల్ల అప్పుడు ఇవ్వడం కుదరలేదని తెలిపారు. ఇప్పుడు ఒకే వేదికపై రెండేళ్ల పురస్కారాలు అందించనున్నట్లు తెలిపారు.

## కరోనాతో ఇద్దరు మృతి..
## 24 కరోనా పాజిటివ్ కేసులు..

విజయవాడ : కరోనా బారినపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జిల్లాకు చెందిన ఇద్దరు గురు, శుక్రవారాల్లో మృతిచెందారు. గడిచిన 24 గంటల్లో 24 మందికి వైరస్ సోకింది. ఈ కొత్త కేసులతో కలిపి జిల్లాలో మొత్తం పాజిటివ్ కేసులు 1,19,508కు చేరగా, మరణాలు అధికారికంగా 1,435కు పెరిగాయి. 1,17,402 మంది వ్యాధి నుంచి కోలుకుని ఇళ్లకు చేరుకోగా, 671 మంది చికిత్స పొందుతున్నారు.




## ప్రజా సంకల్ప పాదయాత్ర ఒక చరిత్ర



తూర్పుగోదావరి: ప్రజాసంకల్ప పాదయాత్ర ఒక చరిత్రగాప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి అభివర్ణించారు. ప్రజాసంకల్ప యాత్ర నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను చూసిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్ అని తెలిపారు. అన్ని వర్గాలనూ ఆదుకునేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. కరోనా సంక్షోభంలోనూ సంక్షేమ పథకాల అమలుకు సీఎం జగన్ వెనుకాడలేదని గుర్తుచేశారు. ప్రజలు సీఎం వైఎస్ జగన్‌వైపే నిలిచారని సజ్జల అన్నారు. సంక్షేమాన్ని అడ్డుకోవడమే ప్రతిపక్షానికి తెలిసిన రాజకీయమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాదయాత్ర ప్రారంభించి నేటికి నాలుగేళ్లు పూర్తి అయింది. నవంబర్6, 2017న ఇడుపులపాయలో ఆయన ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రారంభించిన విషయం తెలిసిందే.

### పాదయాత్ర ద్వారా సీఎం జగన్ ప్రజలతో మమేకమయ్యారు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. పాదయాత్ర ద్వారా సీఎం జగన్ ప్రజలతో మమేకమయ్యారని పేర్కొన్నారు. అధికారం చేపట్టగాలనే సమస్యల పరిష్కారానికి సీఎం జగన్ నడుంబిగించారని తెలిపారు. రూ.లక్షా 40 వేల కోట్లు పేద ప్రజల బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారని చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచే ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు చేశామని పేర్కొన్నారు. సాగునీటి సమస్యల లేకుండా చూడాలని సీఎం జగన్ ఆదేశించారని తెలిపారు.

# ఇఎస్ఐ ఆసుపత్రిలో స్థానికులకు ఉపాధి కల్పించాలని వినతి



ములగాడ : జీవీఎంసీ 40వ వార్డు పరిధిలో గల షిపియార్డ్ కాలనీ సమీపంలో ఉన్న ఇఎస్ఐ ఆసుపత్రిలో స్థానికులకు ఉపాధి కల్పించాలని వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఇఎస్ఐ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్రకుమార్ కు వినతిపత్రం అందజేసారు. సుమారు 20 కోట్ల రూపాయలతో ఆసుపత్రికి జరుగుతున్న మరమ్మత్తుల నిర్మాణ పనులను పరిశీలించేందుకు డాక్టర్ రాజేంద్రకుమార్ శనివారం వచ్చిన సమాచారాన్ని తెలుసుకున్న కార్పొరేటర్ జీఎన్నార్ డాక్టర్ రాజేంద్రకుమార్ ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసారు.

దీనిపై స్పందించిన డైరెక్టర్ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి స్థానికులకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని జీఎన్నార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంకల్ప యాత్ర కు నాలుగేళ్లు

**-సంక్షేమ పథకాలకు పునాది 'ప్రజా సంకల్ప యాత్ర '**

**-ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి**



గాజువాక: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర కు నేటితో నాలుగేళ్లు పూర్తయినా సందర్భంగా కేక్ కట్ చేసి ,బాణసంచా కాల్చి జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైస్సార్సీపీ అధ్యక్షుడు వైస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పక్ష నేత హోదాలో చేసిన ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి నేటితో సరిగ్గా నాలుగేళ్లు పూర్తి అయ్యింది అని అప్పట్లో దేశ రాజకీయాల్లో ఈ యాత్ర ఓ సంచలనం సృష్టించిందని,అలాంటి చరిత్రాత్మ కయాత్ర లో భాగస్వాములమైనందుకు అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావిస్తూ పాలన సాగిస్తున్న మనసున్న నేతగా ప్రజాదరణ పొందుతున్న ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో ఎమ్మెల్యే గా పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఇడుపులపాయదగ్గర నుంచి ఇచ్ఛాపురం వరకు సాగిన ఈ పాదయాత్ర లో చూసిన ప్రజల కష్టాలువారి సమస్యలు, ఆవేదనలు చూసి పరిస్కారా మార్గాలుగా ఒక్కో పథకం పురుడు పోసుకొని నవరత్నాలు ఆవిర్భావం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చాకా సీఎం జగన్ రాజకీయాలు చూడకుండా కులం చూడం.. మతం చూడం.. పార్టీలు చూడం.. అని ప్రజలకు పాద యాత్ర లో హామీ ఇచ్చినట్టుగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అలాంటి మరువలేని మహాయజ్ఞం ప్రజా సంకల్ప యాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురుమూర్తి రెడ్డి,కార్పొరేటర్లు వంశీ రెడ్డి, బొడ్డు నరసింహ పాత్రుడు, భూపతిరాజు సుజాత, ఇమ్రాన్, రాజన రామారావు, ఉరుకుటి చందు, చైర్మన్లు, డైరెక్టర్ లు పల్లా చిన్న తల్లి, మొల్లిచిన్న, సిరట్ల వాసు,దర్మాల శ్రీను, దొడ్డి రమణ,మహాలక్ష్మి నాయుడు, సన్నీ, కోమటి శ్రీను, యువ శ్రీ, మహ్మద్ గౌస్, gv రమణ రెడ్డి, మహేశ్వర రెడ్డి, పరదేసి,బొడ్డ గోవింద్, కొయ్య భారతి, చిత్రడా రమణ,సంపంగి ఈశ్వరరావు,ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి,గొందేసి బుజ్జి, వెంకట అప్పారావు,యారాడ మధు,వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు,పాల్గొన్నారు.

## 'విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలలో జాగ్రత్తగా ఉండాలి'



ములగాడ : విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలలో జాగ్రత్తగా ఉండాలని, స్వీయ రక్షణ కు ప్రాధాన్యత ఇవ్వాలని మల్కాపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ సురేష్ కుమార్ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం నిర్వచించిన నూతన విద్యార్థినుల స్వాగత సభలో ఆయనముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఒక లక్ష్యాన్ని నిర్దే ఉంచుకొని - లక్ష్య సాధనకు కృషి చెయాలని , తల్లి దండ్రులకు , గురువులకు , పెద్దలకు గౌరవం ఇవ్వాలన్నారు. ప్రతి విద్యార్థిని "దిశా" ఏప్ ను డి లోడ్ చేసుకొని, విపత్కర పరిస్థితులలో పోలీసుల సహాయాన్ని తీసుకోవాలని కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గేసిల్లా మాట్లాడుతూ సెయింట్ ఆన్స్ కళాశాలలో చేరడం విజయానికి తొలి మెట్టని, విద్యార్థినులు కళాశాలలోనే సౌకర్యాలను , అవకాశాలను ఉపయోగించుకొని జీవితం లో ఉన్నత స్థానం పొందాలన్నారు. సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్, మహిళ పోలీసు అనురాధ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థినులు చేసిన నృత్యాలు , ఆలపించిన గేయాలు ఆహుతుల ను అలరించాయి. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. కార్యక్రమ నిర్వాహకులను , పాల్గొన్న విద్యార్థినిలను. జాతీయ సేవా పతకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.యస్ భాగ్యలక్ష్మి అభినందించారు. ఈ సంబరాలలో అద్యాపకులు , విద్యార్థి నాలు, వలంటీర్లు , మల్కాపురం పోలీస్ స్టేషన్ సిబ్బది , సిస్టర్స్ పాల్గొన్నారు.



## జివిఎంసి ఉప ఎన్నికలలో 31, 61 వార్డులలో 8 నామినేషన్లు తిరస్కరణ

విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 31, 61 వార్డుల ఉప ఎన్నికలకు మొత్తము 23 నామినేషన్లు గాను స్క్రూటినీలో ఎనిమిది నామినేషన్లు తిరస్కరించబడినవని రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. శనివారం స్క్రూటినీ రోజు 31వ వార్డులో 14 నామినేషన్లు గాను 4, 61వ వార్డుకు 9 నామినేషన్లు గాను 4 స్క్రూటినీలో తిరస్కరించబడినవనిరిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. నామినేషన్లు వేసిన అభ్యర్థులు ఉపసంహరణ చేసుకునేందుకు 8వ తేదీ 3 గంటల వరకు సమయం ఉందని తెలియజేశారు.

# సిఎఫ్ఎంఎస్ నుండి జివిఎంసిని మినహాయించండి



విశాఖపట్నం : కాంప్రహెన్సివ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టం (సి.ఎఫ్.ఎం.ఎస్) వల్ల గ్రేటర్ విశాఖనగర పాలకసంస్థ తీవ్ర ఆర్థిక చిక్కుల్లో చిక్కుకున్నది. రోజువారి ఆర్థిక కార్యకలాపాలు, పరిపాలనా ఖర్చులకు కూడా సరిపడ నిధులు లేక తీవ్ర అవస్థలు పడుతున్నది. అభివృద్ధి కార్యక్రమాలన్నీ నిర్వీర్యమయ్యాయి. జివిఎంసి సొంతనిధులపై స్వేచ్ఛ కోల్పోయి రాష్ట్ర ప్రభుత్వం చుట్టూ నిధులకోసం ప్రదక్షణలు చేస్తున్నది. రాష్ట్రంలో 110 మున్సిపల్ సంస్థల యొక్క దుస్థితి కూడా ఇలానే ఉంది.

జివిఎంసితో పాటు రాష్ట్రంలోని 110 మున్సిపల్ సంస్థల యొక్క ఆదాయాలను ఎప్పటికప్పుడు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం తన రోజువారీ అవసరాలకోసం, ఇతర ఖర్చులకు వినియోగించుకుంటున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అలాగే వివిధ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంట్రాక్టర్లు చేపట్టిన పనులకు అయిన బిల్లులను కూడా వివక్షతతోటి, అశ్రితపక్షపాతంతో చెల్లిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ అవసరాల కోసం జివిఎంసి ఇతర మున్సిపల్ సంస్థలను నిర్వీర్యం చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగని పని. కనుక తక్షణం సి.ఎఫ్.ఎం.ఎస్ నుండి జివిఎంసిని మినహాయించాలని కోరుచున్నాను.

ఆర్థిక నిర్వహణ మెరుగుదల, సత్వర ఆర్థిక నిర్ణయాలు, ఆదాయ, వ్యయాలపై సమగ్ర పరిశీలన, పర్యవేక్షణ, పారదర్శకత, జవాబుదారీతనం పేర ఆర్థిక శాఖ తరుపున ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్ అండ్ సర్వీసెస్ (ఎపిసిఎఫ్ఎస్ఎస్) ద్వారా సిఎఫ్ఎంఎస్ రూపొందించబడిరది. ఆచరణలో ఇవన్నీ తిలోదకాలకు గురయ్యాయి. పట్టణ స్థానిక సంస్థలకు ఆస్థిపన్ను, నీటి ఛార్జీలు, బిల్డింగ్ ప్లాన్ల రుసుములు, ప్రొఫెషనల్ ట్యాక్స్, ఎంటర్టైన్మెంట్, అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్, ట్రేడ్ లైసెన్స్, స్టాంప్ డ్యూటీల మీద సర్ఛార్జీల రూపంలో పౌరులు చెల్లించే సొమ్ము అంతా నేరుగా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సిఎఫ్ఎంఎస్ ఖాతాలోకి జమవుతున్నది. అంతేకాదు జివిఎంసి యొక్క స్మార్ట్సిటీ నిధులు, అమృత నిధులు, 24 గంటల నీటి పథకం కొరకు ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకు ఇస్తున్న నిధులు, గాజువాక, పెందుర్తి జోన్లలో చేపట్టిన భూగర్భ మురునీటి పథకం రుణం, 15వ ఆర్థిక సంఘం నిధులు ఇలా అన్ని రకాల నిధులు సిఎఫ్ఎంఎస్ ఖాతాలోకి జమ అవుతున్నాయి. ఈ నిధులు జివిఎంసికి ఎప్పటికప్పుడు చెల్లించటం లేదు. ఫలితంగా గత మూడేళ్ళ నుండి జివిఎంసిలో అభివృద్ధిపనులు చేసిన కాంట్రాక్టర్లకు 800కోట్లు బకాయిలు చెల్లించకుండా సిఎఫ్ఎంఎస్ ఖాతాలో ఉన్నాయి. జివిఎంసియే గాక విజయవాడ, గుంటూరు, తిరుపతి, కాకినాడ వంటి అన్ని మున్సిపాలిటీలోనూ బకాయిలు భారీగా సంవత్సరాల తరబడి చెల్లించకుండా సిఎఫ్ఎంఎస్ ఇబ్బందులకు గురిచేస్తున్నది. జివిఎంసి నుండి ప్రతినెలా పౌరులు చెల్లించే పన్నులు, పన్నేతర రూపంలో సగటున సుమురు 120 కోట్లు రెవిన్యూ సిఎఫ్ఎంఎస్ ఖాతాలోకి జమ అవుతున్నది. కాని ఆ ఆదాయాన్ని ప్రతినెల ప్రభుత్వం జివిఎంసికి ఇవ్వటం లేదు. ఫలితంగా జివిఎంసిలో గత మూడేళ్ళ నుండి అభివృద్ధి కార్యకలాపాలన్నీ నిర్వీర్యమయ్యాయి.

స్థూలంగా సిఎఫ్ఎంఎస్ వల్ల జివిఎంసి తన యొక్క ఆదాయాన్ని ఎప్పటికప్పుడు వినియోగించుకునే అధికారాన్ని కోల్పోయింది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతినెలా విన్నవించుకోవాల్సిన దీన స్థితికి నెట్టబడిరది. వందల కోట్లు ఆదాయం సిఎఫ్ఎంఎస్లో ఉంది. ఇది 74వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తికే విరుద్ధం. చట్టపరంగా ఈ సంస్థ చెల్లుబాటుకాదు. పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక నిర్వాహణను, అభివృద్ధి కార్యక్రమాలను చావుదెబ్బతీస్తున్నది. కనుక మీరు తక్షణం స్పందించి సిఎఫ్ఎంఎస్ నుండి జివిఎంసిని మినహాయించి 20లక్షల ప్రజల ప్రయోజనాలను రక్షించమని విజ్ఞప్తి.

మొదటి పేజీ తరువాయి

## ప్రజాసంకల్పయాత్రకు నాలుగేళ్లు ... అన్ని నియోజక వర్గాల్లోనూ పాదయాత్రలు

సమయంలో దేశ ప్రజలు, ప్రభుత్వం తోడుంటుందని అన్నారు. భారత ప్రభుత్వం కాశ్మీర్ యువత కోసం ఏర్పాటు చేసిన మిషన్ యూత్ లో బాగంగా కాశ్మీర్ లోని ప్రతిపంచాయతీ, అర్బన్ వార్డులలో మెత్తం 4200 క్లబ్ లు ఏర్పాటు చేయడం శుభపరిణామమని అన్నారు. క్లబ్బులు ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక యువత నిర్మాణాత్మక కార్యక్రమాలలో పెద్ద ఎత్తున పాల్గొంటారని తద్వారా అభివృద్ధి సాధ్యపడుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రధాని నరేంద్రమోది ఆద్వర్యంలో భారత్ భూటాన్ దేశాల మద్య వ్యాపార సంబందాలు బలోపేతం చేసేందుకు అదనంగా ఏడు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఏర్పాటు చేయడం శుభపరిణామని అన్నారు. 2014 నుడి జరుగుతున్న 484 మిలియన్ డాలర్ల వ్యాపారం 2020-21 సంవత్సరానికి 1083 మిలియన్ డాలర్ల వ్యాపారానికి చేరుకొని అమాంతం రెట్టింపు అయ్యిందని అన్నారు.

# ప్రధాన రహదారుల సెంట్రల్ డివైడర్లలో వ్యర్థాలను తొలగించండి

**- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ**



విశాఖపట్నం :- ప్రతి వార్డులో ఉన్న ప్రధాన రహదారులకు ఇరువైపులా సెంట్రల్ డివైడర్లలో ఉన్న వ్యర్థాలను తొలగించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ శానిటరీ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా 5, 4, 3 జోన్లలో 42, 29, 27వ వార్డుల పరిధిలోని రైల్వే న్యూకాలనీ, శ్రీ కన్య థియేటర్ జంక్షన్, డైమండ్ పార్క్ రోడ్డు, బీచ్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ 42వ వార్డు పరిధిలోని పారిశుద్ధ కార్మికుల బయోమెట్రిక్ హాజరును పరిశీలించి, నగరంలో పారిశుద్ధ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, పారిశుద్ధ్యం ఎక్కడ లోపించకూడదని ముఖ్యంగా ప్రధాన రహదారులలోని ఇరువైపుల మరియు సెంట్రల్ డివైడర్లలో వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని ప్రతి మూడు రోజులకు ఒకసారి మధ్యాహ్నం పారిశుద్ధ కార్మికులచే శుభ్రం చేయించాలని ఆదేశించారు. 27వ వార్డు డైమండ్ పార్క్, రెడ్నం రీజెన్సీ వద్ద ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ అధిక మొత్తంలో వ్యర్థాలు ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని, నగరంలో చాలా ట్రాన్స్ ఫార్మర్ల వద్ద చెత్త దర్శనమిస్తుందని చెత్త వెయ్యకుండా చర్యలు చేపట్టాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. అనంతరం బీచ్ రోడ్ లో నైట్ శానిటేషన్ సరిగా నిర్వహించుటలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రోడ్డు మధ్యలో, రోడ్డు ఇరువైపులా ఉన్న వ్యర్థాలు ఎక్కువగా ఉన్నాయని, మధ్యాహ్నం పూట పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేయించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్లు మల్లయ్య నాయుడు, శివ ప్రసాద్, ఎఎంఒహెచ్ డాక్టర్ కిషోర్, ఉప కార్య నిర్వాహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప మండల దీక్ష స్వీకరించిన మంత్రి అవంతి



షీలానగర్ : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అయ్యప్పస్వామి మండల దీక్ష తీసుకున్నారు. విశాఖలోని షీలా నగర్ అయ్యప్పస్వామి దేవాలయంలో దీక్ష తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. వేద పండితులు స్వామి దర్శనం కల్పించి మంత్రికి అయ్యప్ప మాలధారణ చేశారు. అనంతరం మంత్రి సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ అధికారులు మంత్రికి స్వాగతం పలకగా.. వేద పండితులు స్వామి దర్శనం కల్పించి వేదాశీర్వచనాలు పలికి. తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలో రూ.300 దర్శనం చేసుకునే భక్తులకు ఆలయ పరిసరాల్లో పందిళ్లు వేసి నీడ కల్పించాలని, ఆలయం వెలుపల తిరుమల తరహాలో మొక్కలు నాటి పచ్చదనం ఉండేలా చేయాలని ఈఓ సూర్యకళ, అధికారులకు సూచించారు. అనంతరం ఆలయం వెలుపల సీఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించిన రెండు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర మొదలుపెట్టి నాలుగేళ్లు పూర్తయిందని.. అధికార పగ్గాలు చేపట్టాక పాదయాత్రలో ఇచ్చిన హామీలు, ఇవ్వని హామీలు అమలు చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో 87 శాతం మంది ప్రజలకు నేడు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని అన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాముఖ్యత ఇస్తున్న సీఎం జగన్ నాడు-నేడులో భాగంగా పాఠశాలలు, ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి అన్నారు.

# అప్పన్న ను దర్శించుకున్న మంత్రి మంత్రి అవంతీ






సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారిని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శనివారం నాడు దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ ఈఓ సూర్యకళ, మంత్రికి స్వాగతం పలకగా వేద పండితులు స్వామి దర్శనం కల్పించి వేదాశీర్వచనాలు పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలో రూ.300 దర్శనం చేసుకునే భక్తులకు ఆలయ పరిసరాల్లో పందిళ్లు వేసి నీడ కల్పించాలని ఆలయం వెలుపల తిరుమల తరహాలో...

మొక్కలు నాటి పచ్చదనం ఉండేలా చేయాలని ఈఓ సూర్యకళ అధికారులకు సూచించారు.

# శ్రీకాకుళం బాలికపై లైంగిక దాడి నిందితులను కఠినంగా శిక్షించండి

## - సీఆర్పీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం



విశాఖపట్నం : శ్రీకాకుళం జిల్లా వీరఘట్టం మండలం నడుకూరులో 12 ఏళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులను వివిధ సెక్షన్ల క్రింద కఠినంగా శిక్షించాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం డిమాండ్ చేశారు. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ నాలుగు రోజులు క్రిందట కూల్ డ్రింక్ లో మత్తు మందు కలిపి బాలికపై జరిపిన ఈ దుశ్చర్య శనివారం వెలుగులోకి రావడం మొత్తం శ్రీకాకుళం జిల్లా వాసులను కలవరానికి గురిచేసినట్టయిందని అన్నారు,

ఈ దుశ్చర్యకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులు వార్డ్ వాలంటీర్లు అని ప్రచారం జరుగుతున్నందున ప్రభుత్వం తక్షణమే వాళ్ళను విధులు నుండి తొలగించాలని డిమాండ్ చేశారు,

ప్రతీ కుటుంబానికి,పిల్లల భద్రతకు,సంక్షేమ కార్యక్రమాల వారధులుగా నిలవాల్సిన ఇటు వంటి వార్ని వివిధ సెక్షన్లు ప్రయోగించి కఠినంగా శిక్షించాలని కోరుతున్నా మని అన్నారు. ఇదే అంశాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్.జగ న్మోహన్ రెడ్డి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, హోం శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎస్పీ లు దృష్టికి లేఖల రూపంలో తీసుకొ స్తామని చెప్పారు. బాలి కకు,ఎారి తల్లిదండ్రులకు పూర్తి న్యాయం జరిగే వరకు శ్రీకాకుళం చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) జిల్లా కన్వీనర్ గురుగుబెల్లి దామోదర రావు నేతృత్వంలో ఫోరం సభ్యులు సహాయ సహకారాలు అందిస్తారని చెప్పారు.

## జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని
## శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన
## మన 35వవార్డు వైయస్ఆర్‌సీపీ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : ప్రజలు కి నేను విన్నాను నేను ఉన్నాను అని నేటికీ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభం చేసి 4 సంవత్స రాలు అయిన సందర్భంగా శనివారం శ్రీ దుర్గ లమ్మ అమ్మవారి దేవస్థానం లో

జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యంగా ఉండాలి అని 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి అనంతరం కొబ్బరికాయ లు కొట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా....

32 కార్పొరేటర్ కందుల నాగరాజు, మహమ్మద్ సాదిక్, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, ద్రోణంరాజు శ్రీ వాస్తవ, మాజీ కార్పొరేటర్ పాచిరిపల్లి రాము, వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని ప్రసంగించారు.

# నేను విన్నాను... నేను ఉన్నాను... జగన్ పాదయాత్రకు నాలుగేళ్ళు

## -సీఎం పీఠానికి తొలి అడుగు అక్కడే

## - వైసీపీ సిఇసి సభ్యులు పైల శ్రీనువాస్



పరవాడ : నిరంతరము ప్రజలు శ్రేయస్సుకు పాటుపడే వ్యక్తి మన ముఖ్యమంత్రీ వర్యులు జగన్ మొహన్ రెడ్డిఅని వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాస్ రావు అన్నారు. శనివారం అయన విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ జగన్ పాదయాత్రప్రారంభించి నేటికి నాలుగేళ్ళపూర్తిఅయ్యందిఅని అన్నారు. అపాదయాత్రలో నీను పాల్గోవటం చాలా అనందంగా ఉంది అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఇడుపులపాయ నుండి పాదయాత్ర ప్రారంభించి ఇచ్చాపురం వరకు మతాలుకు కులాలుకుఅతీతింగా అందరూ సమస్యలు తెలుసుకుంటూ ప్రజాశ్రేయస్సుకు పాటుపడే వ్యక్తి ఓక్కజగన్ మొహన్ రెడ్డిఅని కొనియాడారు. సంక్షేమ పథకాలకు పునాదిగా,ప్రతిపక్షనేత హెూదాలో ప్రస్తుత నవ్యాంధ్రప్రధేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర నేటితో నాలుగేళ్లు పూర్తి కావచ్చింది అన్నారు. అప్పట్లో దేశ రాజ కీయాల్లో ప్రజా సంకల్పయాత్ర ఒక పెను సంచలనం,చారిత్రక ఘట్టం. ఇడుపుల పాయ నుంచి ఇచ్చాపురం వరకు సాగిన 3648 కిలో మీటర్ల సుధీర్ఘ పాదయాత్ర లో ఉత్సాహం ఉరకలు వేస్తూ,ప్రోత్సాహం పరవళ్లు తొక్కుతూ జనం జనం ప్రభంజనమై జగనన్న అడుగులో అడుగువేస్తూ కదిలిన ప్రజా సంకల్పయాత్రలో ప్రత్య క్షంగా,పరోక్షంగా ప్రజల కష్టాలను,భాదలను దగ్గరగా చూసి వారి కష్టాల కడలి నుంచి ఉద్భవించిన నవరత్నాలు ద్వారా రాష్ట్ర రాజకీయ రణరంగంలో చారిత్రక విజయాన్ని అందుకున్న పోరాటయోధుడు జగనన్న అన్నారు.

అటువంటి చారిత్రక ఘట్టానికి నాంది పలికిన ప్రజా సంకల్ప పాదయాత్రలో భాగస్వామినై నేను సైతం అంటూ జగనన్న చేయి పట్టుకుని నడిచినందుకు వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైలశ్రీనువాసురావు గర్వపడుతున్నారు అని ఈసందర్భంగా తెలియజేశారు.

# గిరిజనుల సమస్యల పై ఉప రాష్ట్రపతి కి...
# బీజేపీ నాయకులు వినతి



పాడేరు : ఉప రాష్ట్రపతి విశాఖపట్నం పర్యటన లో ఉన్నారని తెలిసిన స్థానిక బీజేపీ నాయకులు గిరిజనుల సమస్యల పై వినతిపత్రం సమర్పించారు. విశాఖపట్నం పోర్ట్ గెస్ట్ హౌస్ వద్ద భారత్ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ను కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సమస్యలు పరిష్కరించాలని విన్నపం ఇవ్వడం జరిగిందని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుసా ఉమామహేశ్వరరావు బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు ,కురుసా రాజరావు రాష్ట్ర గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జి, కూడా కృష్ణారావు రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి, పాంగి రాజారావు అరకు జిల్లా అధ్యక్షులు,సల్ల రామకృష్ణా, రాఘవేంద్రరావు జిల్లా ప్రధాన కార్యదర్శిలు, నందోలి ఉమా మహేష్, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు, మురళి మోహన్ రాజు విశాఖ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు, కాకరి చిన్నయ్య రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలు బంతికోల పద్మ జన్మదిన వేడుకలు







సబ్బవరం : మండలంలోని గోటి వాడ పంచాయతీలో ఉన్న జనరేషన్ యువ బ్రాంచ్ లో శుక్రవారం రాత్రి మండల వైసీపీ మహిళాఅధ్యక్షురాలు బంతికోల పద్మ జన్మదిన వేడుకలు అభిమానులు మరియు అనాథ బాలురుల మధ్య ఘనంగా జరుపు కోవడం విశేషం. ఈ జన్మదిన వేడు కలు పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ ఆశీస్సులతో జరిగాయి అభిమానులు అనాథ బాలురుల మధ్య బంతికోల పద్మ కేకు కట్ చేసి నాయకులకు అభిమానులకు అనాథ బాలురకు పంచి పెట్టారు. మరియు స్వీట్లు కూడా తినిపించారు. అనంతరం అరవై మంది అనాథ బాలురకు ఆమె సొంత నిధులతో మాంసాహారం వండించి ఆమెస్వహస్తాలతో వడ్డించారు ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ జన్మదిన వేడుకలు అనాథ బాలుర మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆమె సంతోషాన్ని వ్యక్తపరిచారు అనాథ బాలురకు ఆహారాన్ని తినిపించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

అనాథ బాలురకు తనవంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు అలాంటి వారిని ఆదుకుంటే భగవంతుడు కూడా ఆశీర్వాధిస్తాడాని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గోటివాడ సర్పంచ్ సాలాపు మీనా ఆమె భర్త వెంకటేశ్వరరావు,గాలి భీమవరం సర్పంచ్ గొర్లి రాజేష్,బోండా శివ, జి.రమణ, గొర్లె కనకం, సందీప్, శ్రీ గణేష్ దుర్గా నగర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ మోహన్ రెడ్డి పై
# విష ప్రచారాలు చేయడం తగదు



భీమునిపట్నం : రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పై విష ప్రచారాలు చేయడంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో చంద్రబాబు ఉన్నాడని విషప్రచారాల్లో నైపుణ్యత కలిగి ఉన్నారని ఏ.పి డాక్టర్ వై.ఎస్ ఆర్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కులిడి సురేష్ బాబు అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశం మాట్లాడుతూ చంద్రబాబుకు తన పార్టీ యే కాకుండా బిజెపి, కాంగ్రెస్, జనసేన పార్టీ ల కు కూడా కలిసి పని చేస్తున్న విషయం ప్రజలు తెలుసుకోవాలని తెలిపారు. విజయవాడలో టిడిపి చిల్లర నాయకుడు పట్టాభి నేరం చేసి జైలుకు వెళ్తే చంద్రబాబు డిల్లీ వెళ్ళి రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పినట్లు రాష్ట్రపతి పాలన విధించాలని హైటెక్ డ్రామాలు వేశారని అన్నారు. ఒకవైపు సి.ఎం జగన్ అంకిత భావంతో ప్రజలకు సేవ చేస్తుంటే మరోవైపు చంద్రబాబు సంక్షేమ కార్యక్రమాల్ని అడ్డుకుంటూ కోర్టులో పిటిషన్లు వేయిస్తూ శునకానందం అనుభవిస్తున్నారని, అతను అధికారం కోల్పోయేసరికి మతిస్థిమితం కోల్పోయి హైదరాబాద్ లో కూర్చుని పిచ్చి ప్రసంగాలు చేస్తూ తెలుగు తమ్ముళ్ళుకు టార్చర్ పెడుతున్నారనీ అన్నారు. ఈ చివరి దినాల్లో అయినా ఆయన పాపాలు కడిగేసుకొని సి.ఎం జగన్ తో కలిసి అభివృద్ధితో నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో చార్లెస్, విజయ సామ్యూల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ యాక్సిడెంట్ లో మరణించిన
# గోవింద్ కుటుంబానికి పరామర్శ



అనంతగిరి : జనసేన ఎక్స్ ఎంపిటిసి సాయిబాబా, దూరియాఅనంతగిరి న్యూస్, అరకు నియోజకవర్గం అనంతగిరి మండలమ్ కొండిబ పంచాయతీ పరిధిలో గల కొర్ర, గోవింద్ గురువారము విశాఖపట్నం జిల్లా సబ్బవరం హైవే రోడ్డు మీదుగా ద్వి చక్ర వాహనం లో ప్రయాణం చేస్తుండగా, యాక్సిడెంట్ జరిగి అక్కడికక్కడే మృతి చెందారు,

ఈ విషయాన్ని వాట్సఅప్ ద్వారా తెలుసుకున్న జనసేన పార్టీ ఎక్స్ ఎం పీ టీ సీ సాయిబాబా ఆధ్వర్యంలో ఆయా గ్రామంలో వెళ్లి, దాన సమస్త కరణ లో పాల్గొని,...

అనంతరం మృతి చెందిన బాధితుడు గోవింద్ కుటుంబానికి పరామర్శించడం జరిగినది

# విజయభాను

## సంపాదకీయం

### మహిళపై వివక్షకు విద్యయే విరుగుడు

రాజకీయ ఆర్థికరంగంలో కాకలు తీరిన పీవీ నరసింహారావుకు సామాజిక పరివర్తనపై కూడా స్పష్టమైన అవగాహన ఉన్నదనడానికి ఆయన అధికార యంత్రాంగంలో తీసుకున్న చర్యలను ఉదాహరణగా చెప్పవచ్చు. మహిళా సమానత్వం సాధించడానికి విద్యాబోధన కీలకమైనదిగా ఆయన భావించారు. 'మహిళల కోసం సంస్కరణలు, భవిష్యత్ అవకాశాలు' అనే అంశంపై న్యూఢిల్లీలో 1991 ఆగస్టు 21వ తేదీన జరిగిన సదస్సులో ఇచ్చిన ప్రారంభోపన్యాసంలో- విద్యారంగంలో వివక్షను రూపుమాపితే, మిగతా సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయని ఆయన వివరించారు. మహిళల ప్రయోజనాల పరిరక్షణకు తగిన శాసనం కూడా చేయాలని ఆయన అన్నారు. చట్టం కూడా తోడైతే, విద్యావంతులైన మహిళలు తమ హక్కుల కోసం తామే పోరాడుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల పట్ల వివక్ష పోవాలంటే సమాజంలో పరివర్తన రావాలని కూడా ఆయన బోధించారు.


నేను కొంతకాలం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నాను. అనేక అంశాలు క్రోడీకరించి మానవ వనరుల అభివృద్ధి శాఖను నిర్మించవలసి వచ్చింది. ఇది ఆయా శాఖల కార్యదర్శులను ఒకచోట చేర్చడం కాదు, మానవ వనరులకు సంబంధించిన అనేక అంశాలను ఒక సమ్యగ్దృష్టితో చూడటం. ఒక టీచర్ ఒక విద్యార్థిని పాఠశాలకు తీసుకుపోవాలని భావిస్తుంది. ఆ విద్యార్థి అనారోగ్యం తో ఉన్నాడు కనుక, తల్లి పంపనంటుంది. 'అనారోగ్యం వైద్యశాఖకు సంబంధించినది, నాది విద్యా శాఖ. అందువల్ల విద్యార్థిని తీసుకుపోతాన'ని టీచర్ అంటుంది. టీచర్‌కు ఆరోగ్యంతో సంబంధం లేదు. కానీ, తల్లి తమ బిడ్డ ఆరోగ్యాన్ని, చదువును అన్నింటినీ పట్టించుకుంటుంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ ఒక తల్లి మాదిరిగా అన్ని అంశాలను పట్టించుకోవాలనేది రాజీవ్ జీ ఆలోచన.

కుమారుడు కావొచ్చు, కుమార్తె కావొచ్చు, ఒక శిశువుకు సంబంధించిన అన్ని అంశాలను పట్టించుకోవాల్సిందే. కుమారుడైతే బడికి పంపడం, కుమార్తెను బడికి వద్దనడం సరికాదు. అందువల్లనే బాలికా విద్యకు సంబంధించి ప్రత్యేక కృషి జరుపాలని నూతన విద్యా విధానం సూచిస్తుంది. మొదట విద్యారంగంలో వివక్ష తొలగాలి. విద్యారంగంలో వివక్షను నిర్మూలించినట్లయితే ఇప్పుడు మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు రూపుమాసిపోతాయని నాకు అనిపిస్తున్నది. అన్ని సమస్యలు మటుమాయమైపోతాయని నేననడం లేదు. కొన్ని నిబిడీకృతమైన సమస్యలుంటాయి. కానీ, మానవులతో సాధ్యమైనన్ని సమస్యలు పరిష్కరించవచ్చు. కొందరు తల్లిదండ్రులు కొడుకును బడికి పంపుతారు తప్ప, కుమార్తెను పంపరు. ఈ భావజాలం ప్రజల మనసులో నాటుకుపోయి ఉన్నది. మహిళా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నవారు తల్లిదండ్రుల్లో పరివర్తన తీసుకురావడానికి ప్రయత్నించాలి.

మహిళలు విద్యావంతులైతే, వారి రక్షణకు చట్టం కూడా చేసినట్లయితే, ఇక వారి హక్కుల కోసం వారే పోరాడుతారు. వారి హక్కుల కోసం వారు కాకుండా, మరెవ్వరు పోరాడుతారు? వారు పోరాడకుండా ఉండటం మంచిది కాదు. ఈ పోరాటం ఎంతోకాలం సాగదు. కొంతకాలానికి మగవారు కూడా దిగి వస్తారు. విద్యావంతులైన మహిళలు తమ సమస్యలను పరిష్కరించుకుంటారు. ఇప్పటికీ సమాజంలో అనేక మూఢ నమ్మకాలు పేరుకుపోయి ఉన్నాయి. సతీసహగమనం వంటి దురాచారాలు పాత కాలానికి సంబంధించినవి ఇంకా ఉన్నాయి. మహిళలు అయిష్టంగానే వీటికి బలవుతున్నారు. ఈ దురాచారం అమలులో ఉన్న ప్రాంతం గురించి నేను వివరాలు సేకరించాను. ఈ హీనమైన దురాచారాన్ని వారు గౌరవ నీయమైనదిగా భావిస్తున్నారు. ఈ దురవగాహన ఉన్నంతకాలం స్త్రీల పట్ల ఈ దురాచారం కొనసాగుతూనే ఉంటుంది. దేవదాసీ విధానం మరో దురాచారం. దేవుడు కను క మాట్లాడగలిగితే మనం చేస్తున్న పనులకు తీవ్ర నిరసన వ్యక్తం చేసేవాడు. మనలాగా మరే సమాజం ఇంతగా దేవుడిని వాడుకొని ఉండదు. దేవుడిని అత్యంత దోపిడి చేస్తున్న వాడు మానవుడే.

రాజకీయాల్లో ఏమీ జరుగుతున్నదనేది చూస్తూనే ఉన్నాం. మూఢనమ్మకాలు మనుషుల్లో గాఢంగా నాటుకుపోయి ఉన్నాయి. మనిషికి మతం అనేది అవసరమే కానీ, మతం పేర అనేక నమ్మకాలు ఎంతో నష్టం చేస్తున్నాయి.

## వైజాగ్ డాన్సతోన్ కు సన్నాహాలు ప్రారంభం




విశాఖ సిటీ : కోవిద్ వలన సరదా మరియు ఉల్లాసాన్ని మర్చిపోయిన తరుణంలో ఫిట్ వైజాగ్ నినాదం తో వైజాగ్ డాన్సాతోన్ ( బ్యాక్ విత్ బ్యాంగ్) నాట్యం చేస్తూ పరుగు . 2019 వ సంవత్సరం లో మదర్'స్ డే రోజున మొట్ట మొదటి సారి విశాఖ సాగర తీరాన సుమారు 5000 మంది తో నిర్వహించిన ఈ పరుగు ఈసారి మరింత ఆహ్లాదభరితంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభించామని అంతర్జాతీయ ఈవెంట్ డైరెక్టర్ మరియు వైజాగ్ డాన్సాతోన్ సృష్టికర్త వీరుమామ తెలిపారు .మరిన్ని వివరాలు త్వరలో చెప్తామని వెల్లడించారు.



*గాజువాక ఎమ్మార్వో లోకేష్ ని శనివారం 54వవార్డు అధ్యక్షులు కార్తీక కుట్ట మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించారు.*

## మాట తప్పని మడమ తిప్పని నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి



ములగాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన ప్రజా సంకల్ప యాత్ర నేటితో 4సంవత్సరం పూర్తయిన సందర్బంగా 58వ వార్డ్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. వార్డ్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లావణ్య మాట్లాడుతూ మాట తప్పని మడం తిప్పని నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పని చెయ్యడం చాలా సంతోషం గా ఉందని అన్నారు. ఏ ఎన్నికలు జరిగిన వైస్సార్సీపీదే గెలుపు అని ప్రజలు చాలా సంతోషం గా ఉన్నారని తెలియచేసారు.

ఈ కార్యక్రమం లో వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ, శ్రీనివాస్ రాజు, చిన్న,సత్యనారాయణ, సుబ్బా లక్ష్మి, పిలక ప్రసాద్, పిలక రమణ, కోట కృష్ణ, జగన్నాధం, జగన్, కన్నబాబు, రాంబాబు, రంగనాయకులు, గురుమూర్తి రెడ్డి, రమణ నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు.

## కవి సమయం

### కర్తవ్య పాలన

కర్తవ్యోన్ముఖులను గావించునది
ఋణమార్గంలో నడిపిస్తూ
గమ్యానికి చేర్చునది
అరిషడ్వర్గాలను లోబరుచుకొని
కోరికల గుర్రాలకు పగ్గాలు వేసి
శాంతి, అహింస, కరుణ, ప్రేమ
దైవిక గుణాలను అలవర్చునది
భక్తి కరదీపిక భగవద్గీత
ఇష్టదేవతా సాక్షాత్కార మొనరించునది
భక్తి, జ్ఞాన,యోగ మార్గములలో
జీవితానికి దివ్యత్వం ఒసంగునది
స్వస్వరూప సాక్షాత్కారం ప్రసాదించునది
సకల మానవాళికి కర్తవ్య పాలన దిశగా
నడిపించు దివ్య, పవిత్ర గ్రంథం భగవద్గీత

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : కార్తీక; తిథి : తదియ రా.8.33; జ్యేష్ట రా.1.5 7; వ.ఉ. 8.51ల 10.20

**ఆదివారం 07-11-2021**

**మేషం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం.మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవ సరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కార మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమిత పడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యో గస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహిం చటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమి కుల అత్యుత్సాహం అనర్థా లకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంత మంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహా యం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారు లకు అన్నివిధాలా అను కూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొం టారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విష యాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.

# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్యవంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామ చంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించి నయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవం తుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మవంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ-భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమానమైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసిన



వాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.

# బొండం కొత్తవలస వెళ్లాలంటే నరకయాతన?



అరకులోయ : మండలంలోని బొండం పంచాయతీ పరిధిలో గల. కొల్లియాగూడ. కొత్త వలస ఆయా పరిసర ప్రాంతాల్లో గల గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఉద్యోగస్తులు వాహన చోదకులు పాదచారులు. తప్పక నరకయాతన పడవలసిందే నని పలువురు వాపోతున్నారు ప్రజాప్రతినిధులకుప్రభుత్వ అధికారులకు ఎన్నిమార్లు విన్నవించిన చీమ కుట్టింది అంతా కూడా స్పందన లేకుండా పోతుందని విమర్శిస్తున్నారు. దయతో ప్రభుత్వ అధికారులు మా మొరను ఆలకించి నిత్యావసర అత్యవసర సరుకు లను విక్రయించు కోవడానికి నిత్యము రాకపోకలు సాగిస్తున్నా ఈ రహదారి బ్రిడ్జి ను ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని న్యాయం చేయగలరని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు.

## ఎలక్ట్రానిక్ మీడియా మేనేజ్మెంట్ అసోసియేషన్

# విశాఖ జిల్లా అధ్యక్షుడు గా శ్రీనివాస్ ఎన్నిక



భీమునిపట్నం : ఎలక్ట్రానిక్ మీడియా మేనేజ్మెంట్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా సాక్ష్యం టెలివిజన్ ఎం.డి మొకర శ్రీనివాసరావు ఎంపికయ్యారు. . స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇఎంఎంఎ జాతీయ అధ్యక్షులు ఎం. రాజారత్నం ఆదేశాల మేరకు నన్ను విశాఖ జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించడం నిజంగా గర్వంగా ఉందనీ చెప్పారు. ఇఎంఎంఎ నేషనల్ ట్రెజరర్ (ట్రూత్ న్యూస్ ఛానల్ ఎం డి) సి హెచ్.కిట్టు విశాఖ కేంద్ర కార్యాలయంలో ఆయన చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారనీ తెలిపారు. తనకు దక్కిన ఈ గౌరవం, గుర్తింపు వలన సంతోషంతో పాటు తనపై మరిన్ని భాధ్యతలు పెరిగాయని వాటిని సక్రమంగా నిర్వర్తించి యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈయన ఎంపికపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## 400ఎన్ బస్సును

# ముత్యాలమ్మపాలెం వరకు పొడిగించండి

### గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు



పరవాడ : పరవాడ మండలము వాడ చీపురుపల్లి వరుకు వస్తున్న 400ఎన్ బస్సును ముత్యాలమ్మపాలెం వరుకు పొడిగించా లాని కోరుతూ ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాతముత్యాలు శనివారం కూర్మన్నపాలెం డిపోమేనేజర్ కు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు చింతకాయల అమ్మోరు, వైస్ సర్పంచ్ సూరాడ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సముద్రంలో పడవ బోల్తాపడి వ్యక్తి గల్లంతు



అచ్యుతాపురం : సముద్రంలో పడవ బోల్తాపడి వ్యక్తి గల్లంతైన సంఘటన మండలంలో పూడిమడక శివారు కడపాలెం గ్రామంలో చోటుచేసుకుంది . స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం గల్లంతైన వ్యక్తితో పాటు నలుగురు శనివారం ఉదయం సముద్రంలో చేపలవేటకు వెళ్ళారు. అలల తాకిడికి పడవ బోల్తాపడి తిక్కాడ వెంకన్న గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు.

# నేడు మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్ ప్రారంభోత్సవం



తాటిచెట్లపాలెం : ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురు పీఠం) వ్యవస్థాపకులైన మాస్టర్ ఇ. కె పేరిట నిర్మించబడిన సంస్కృతి సదన్‌ను ఆ సంస్థ భౌగోళిక అధ్యక్షులు మాస్టర్ కె. పార్వతీకుమార్ నవంబరు 7 వ తేదీన (నేడు) ఆదివారం ప్రారంభించడానికి సన్నాహాలు జరిగాయి.

వైద్య, విద్య, సామాజిక రంగాల ద్వారా సంఘ సేవలనందించడానికి 1995 వ సంవత్సరంలో విశాఖ నగరాభిద్ధి సంస్థ జగద్గురు పీఠానికి కేటాయించిన స్థలంలో ఈ భవనాన్ని నిర్మించారు.

**సామాన్యుల సేవలో జగద్గురుపీఠం**

గతంలో కేవలం రెండు పర్ణశాలలు, ఒక చిన్నషెడ్‌లలో అనేక సేవా కార్యక్రమాలను ఈ ట్రస్టు నిర్వహించింది. 1995 నుండి ఉచితంగా 'మాస్టర్ హోమియో వైద్యాలయాన్ని' ఇచ్చట నిర్వహిస్తున్నారు. 1999 లో ఉచితంగా మిథిల విద్యాలయాన్ని మాస్టర్ పార్వతీకుమార్ ప్రారంభించారు 1 ను 10 వ తరగతి వరకు ఇచ్చట 198 మంది బాలబాలికలు విద్య నభ్యసించారు. 2010 లో 'మహాత్మాగాంధీ మహిళా కేంద్రాన్ని' నెలకొల్పారు. ఇంతవరకు 1466 మంది మహిళలకు వివిధ రకాల వృత్తి విద్యలలో శిక్షణ మిప్పించారు. "బాలల వికాస కేంద్రాన్ని' కూడా నెలకొల్పారు. అన్నదానం, వస్త్రదానాది కార్యక్రమాలు నిరుద్యోగ మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు జరుగుతుంటాయి. మాస్టర్ పార్వతీ కుమార్ 77 వ జన్మదినోత్సవ సందర్భంగా ఈ 'మాస్టర్ ఇ.కె.సంస్కృతి సదన్' ను ప్రారంభస్తిన్నట్లు జగద్గురు పీఠం డైరెక్టర్ చింతలపాటి సత్య దేవ్ చెప్పారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంస్థ కార్యనిర్వాహక సభ్యులు, ప్రముఖ హోమియో డాక్టర్ కె. యస్. శాస్త్రి, సర్కిల్ ఆఫ్ గుడ్ విల్ కార్యదర్శి బి.ఆర్.కె. రాజు, ధనిష్ఠా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కె. గురుప్రసాద్ , తదితరులు పాల్గొంటారు. మాస్టర్ పార్వతీకుమార్ నేతృత్వంలో గత 27 సంవత్స రాలుగా ఈ ప్రాంగణంలో సామాన్య జనానీకానికి నిస్వార్ధంగా సేవలనందిస్తున్న జగద్గురుపీఠం కృషి అభినందనీయం.

## సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి

# రూ. 1,01,116/- విరాళం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తూర్పుగోదావరి జిల్లా పెదపూడి మండలం పుట్టకొండ గ్రామానికి చెందిన నరాల.రామకృష్ణ రూ.1,01,116/- విరాళమును దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో ఫిబ్రవరి 2వ తేదీన నరాల.సీతా భాస్కరం పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

## వాలంటీర్లు తప్పనిసరిగా

# బయోమెట్రిక్ హాజరు వేయాలి

అనంతగిరి : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం నుంచి వాలంటీర్ల బయోమెట్రిక్ అటెండెన్స్ పర్యవేక్షించే బాధ్యతను జిల్లా కలెక్టర్లకు అప్పగించడం జరిగింది. వాలంటీర్లు అందరూ కూడా ప్రతి సోమవారం, బుధవారం, శుక్రవారం తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలి. ఈ రోజుల్లో సెలవు వచ్చినట్లయితే మరుసటి రోజు బయోమెట్రిక్ హాజరు వేయాలి. ప్రతి సోమవారం సాయంత్రం కలెక్టర్ ఆధ్వర్యంలో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రతి సోమవారం తప్పనిసరిగా వాలంటీర్లు బయోమెట్రిక్ హాజరు వేయాలి. ప్రతి వాలంటీర్లకు ఇచ్చిన మొబైల్ నెంబర్ కలెక్టర్ ఆఫీస్ లో ఉంటుంది. కావున మీకు ఇచ్చిన మొబైల్ నెంబర్ మీరు మాత్రమే ఉపయోగించాలి. ప్రతి సోమవారం కలెక్టర్ జిల్లాలో పది మంది వాలంటీర్లకు ఫోన్ చేసి వివిధ అంశాలపై మాట్లాడుతారు.

### ఘనంగా సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ వైభవంగా నిర్వహించారు .ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు కోట.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పములతో అలంకరించి వెండి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి రాజగోపురం చుట్టూ కోవిడ్ నిబంధనలను పాటిస్తూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు.

## జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేసి నేటికి నాలుగు సంవత్సరాలయిన సందర్భంగా

# వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం



భీమునిపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి పాదయాత్ర చేసి నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భీమిలి పెద్ద బజార్, చిన్న బజార్ లో ఉన్నటువంటి వై ఎస్ ఆర్ విగ్రహాలకు భీమిలి పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో పూలమాలతో నివాళులర్పించి పాలభి షేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భీమిలి మూడవ వార్డు వైఎస్ఆర్ సీపీ నాయకులు భాగం గోపాలరావు, చిల్లా భాస్కర్ రెడ్డి ,గొరపల్లి సన్యాసిరావు, చెల్లూరి గౌరి నాయుడు , రాంభక్త ప్రభాకర్ నాయుడు , మారుపల్లి రాము, సమ్మిడి శ్రీను, వాడమొదల జగ్గారావు, బోర నాగరాజు, , బోని సంజీవరావు, ముక్కి కృష్ణ, కొంకిపూడి ఎర్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కాపులుప్పాడ విద్యుత్ ప్లాంటేషన్, ముడసర్లోవ సోలార్ ప్లాంట్ ను సందర్శించిన

# కమిషనర్ డా.లక్ష్మిశా



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశా శనివారం కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లో జిందాల్ కంపెనీ చేపట్టిన చెత్త నుండి విద్యుత్ తయారు చేసే ప్రాజెక్టు పనులను పరిశీలించారు. చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి ఏ విధంగా తయారవుతుందో ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్ కు వివరించారు. ప్రస్తుతం ట్రయల్ రన్ నడుపుతున్నారు కానీ, పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి ఈ నెల చివరినాటికి ప్రారంభించాలని జిందాల్ ప్రతినిధులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం ముడసర్లోవ పార్కులోని చేపట్టనున్న 'థీం' పార్క్ వివరాలను ఇంజనీరింగ్ అధికారులును అడిగితెలుసుకున్నారు. ముడసర్లోవ రిజర్వాయర్ లో నీటిపై తేలాడే సోలార్ విద్యుత్ ను పరిశీలించారు.

ముడసర్లోవ ఇసుక ర్యాంపును పరిశీలించారు. గోదావరి నుండి వచ్చేఇసుకను ఏ విధంగా వినియోగిస్తున్నారో దాని స్థితి గతులు అడిగితెలుసుకున్నారు. తదుపరి 2వ జోన్ 22వ వార్డు పరిధిలో విఐపి రోడ్ లో ఉన్న సిద్ధార్థ నగర్ మురికివాడ ను పరిశీలించారు. అంబేద్కర్ సేవా సంఘం వారు కమిషనర్ ను కలిసి వారికి పలు సమస్యలను వివరించారు. కమ్యూనిటీ హాల్ నిర్మించాలని వార్డులలో రోడ్లు, కాలువలు రిపేర్ చేయించాలని వినతిపత్రం అందించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టరు కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, పట్టణ ప్రణాళికా అధికారి విద్యుల్లత, జోనల్ కమిషనర్లు బొడ్డేపల్లి రాము, శివప్రసాద రాజు, డిప్యూటీ సిటీ ప్లానర్ రాంబాబు, పర్యవేక్షక ఇంజనీరు గణేష్ బాబు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వహక ఇంజనీర్లు, జిందాల్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా విస్ఫోటనం వలన గాయాలైన వ్యక్తులను

# ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘ సభ్యులు పరామర్శ



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన ఇటీవల నాలుగో తేదీన అనగా దీపావళి రోజు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో దక్షిణ నియోజకవర్గం పరిధిలో గల వన్ టౌన్ ఏరియా లో గల టౌన్ హాల్ దగ్గర జరిగిన బాణసంచా విస్పోటనం వలన పెదగాడి శ్రీనివాసరావు, అండాలూరి ప్రసాద్ తీవ్రంగా గాయపడటం జరిగింది. మెడికోవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను, వారి కుటుంబాలను శనివారం సంఘం సభ్యులు కె.రామ్‌కుమార్, కోట రమేష్, సిటీ మోటార్స్ వెంకటేశ్వరరావు, పి.సత్యనారాయణ చారి, జీవి ఉదయ భాస్కర్ వారిని కలిసి పరామర్శించడం జరిగింది.

# పాదయాత్ర లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత జగనన్న దే

## ఆంధ్రప్రదేశ్ ట్రైకర్ చైర్మన్ బుల్లిబాబు





పాడేరు: వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసి నేటికి..4సం,,పూర్తి చేసుకున్న సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు ట్రైకర్ చైర్మన్ శతక బుల్లిబాబు అద్వర్యం లో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్న వస్తున్నాడు..మంచి రోజులోస్తున్నాయి అనే నివాదంతో వైసీపీ అధినేత వైసీపీ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర చేసి నేటికి 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఘనత ఆయన కె దక్కుతుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి తన కార్యాలయం లోచలిపుట్టు నుండి ర్యాలీగా పాత బస్ స్టాండ్ చేరుకొని వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఇడుపులపాయ నుంచి ప్రారంభమైన మా జగనన్న పాదయాత్ర ఏపీలో 13 జిల్లాల్లో మీదుగా మొత్తం 341 రోజుల పాటు 3,648 కిలోమీటర్లు నడిచిన ఘనత మా జగనన్న దాని అన్నారు.పలు ప్రాంతాల్లో మా జగనన్న ప్రజలను స్వయంగా కలుసుకొని వారి కష్టాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారని చెప్పారు. వివిధ సామాజిక వర్గాలు కుల వృత్తుల వారితో ఆత్మీయత సమావేశాలను ఎన్నో నిర్వహించారని పలు హామీలు ఇచ్చారని హామీలు ఇచ్చిన వన్నీ నెరవేరుస్తున్నారని అన్నారు.అలాగే వైసిపి ప్రభుత్వం ప్రధాన హామీలు అయిన నవరత్నాల గురించి తన పాదయాత్రలో వివరించారని వివరించిన వన్నీ ఇస్తున్నారని ట్రైకర్ చైర్మన్ బుల్లిబాబు అన్నారు.అనంతరం వంతడపల్లి లో నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ అద్వర్యం లో చైర్మన్ వికలాంగులకు పరికరాలు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గాయత్రీ దేవి, కుమారిపుట్టు ఎంపీటీసీ విజయలక్ష్మి, పార్టీ నాయకులు రాము,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఎన్నికలముందు ఇచ్చిన హామీలు నిలబెట్టు కోవాలి

## భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు శెట్టిరాజు



అనంతగిరి : నేనున్నాను.నేను విన్నాను... అంటూ పాదయాత్రలో అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న పలు నిర్ణయాలు ప్రజలను ఆగ్రహానికి గురి చేస్తున్నాయి.రెండున్నర పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి తిరుగులేని ప్రభుత్వంగా వైసిపి గెలిచిందని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తో పాటు ఆయన మంత్రులు ఎమ్మెల్యేలు చెబుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతంలో అందుకు విరుద్ధ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా విశాఖ మన్యం ప్రాంతంలో ముఖ్యమంత్రి జగన్ పనితీరుపై రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతూ వస్తోందని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి.శెట్టి రాజు అన్నారు. దీనికి కారణాలు కూడా లేకపోలేదు ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేద గిరిజనుల జనాభా ఎక్కువగా ఉంది అయితే ముఖ్యమంత్రి జగన్ తన తప్పుడు నిర్ణయాలతో గిరిజన పేద ప్రజలకు శకునిగా మారుతున్నాయి. గత రెండు నెలల క్రితం వరకు గిరిజన పేద ప్రజలు పింఛన్ కోసం రేషన్ కోసం ఎదురు చూస్తూ వచ్చిన రేషన్ పింఛన్ వచ్చిన తర్వాత వాటితో నెలంతా కడుపు నింపుకునే వారు.

అలాగే 10 ఎకరాలు భూమి ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డు పింఛన్ రద్దు చేసి తీవ్ర అన్యాయాన్ని గురిచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి మన్యం ప్రాంతంలో ఉన్న గిరిజనులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి. రాజు ఆయన కోరారు.

# సమస్య పరిష్కరించేందుకు ఎమ్మెల్యే పాల్గుణ కృషి అమోఘం

## జడ్పీ చైర్పర్సన్ సుభద్ర







హుకుంపేట : అరుకు నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించేందుకు ఎమ్మెల్యే చేపట్టిన "పరిష్కార్" కార్యక్రమం విజయవంతం కావాలని జిల్లా పరిషత్ చైర్ పర్షన్ జల్లుపల్లి సుభద్ర కోరారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన పరిష్కార్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఆమెతో పాటుగా ఐటిడిఎ పి ఓ గోపాలకృష్ణ రోణంకి పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా 259 దరఖాస్తులు అర్జీదారుల నుండి తీసుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు, వెంటనే వారం రోజులో పరిష్కరించాలని అధికారుల్ని ఆదేశించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోగల ఆరు మండలాల్లో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ విశేష సేవలు అందిస్తున్నారు. పరిష్కారం పేరుతో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చేపట్టిన ఈ కార్యక్రమానికి తన వంతు పూర్తిస్థాయిలో మద్దతిస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు, విశాఖ మన్యంలో ప్రధానంగా రహదారులు త్రాగు నీరు తదితర సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు ఆహర్నిసలు శ్రమిస్థానని తెలిపారు. నూతనంగా ఏర్పాటుచేసిన పరిష్కార్ అనే కార్యక్రమం నియోజకవర్గంలో జరిగే వారపు సంతల్లో నిర్వహించాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పాడేరు ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ మాట్లాడుతూ ,అరకు ఎమ్మెల్యే పాల్గుణ నిర్వహిస్తున్న పరిష్కార్ కార్యక్రమానికి పూర్తిస్థాయిలో మద్దతు అందిస్తామని అన్నారు. సమస్యల పరిష్కారానికి పాల్గొన్న అధికారులు నిర్లక్ష్యం వహించకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మన్యంలో పర్యాటక అభివృద్ధికి ఐటీడీఏ లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి మరింత అభివృద్ధి సాధిస్తామన్నారు. జలపాతాలు పర్యాటక ప్రాంతాల్లో యువతకు ప్రోత్సాహం అందించే విధంగా చర్యలు చేపడుతున్నా మన్నారు. అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక సేవలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు అందేలా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. జెడ్పి చైర్ పర్సన్ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు అందించేందుకు కృషి చేస్తే మన్యం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాల్గుణ గారు చేస్తున్న ఈ పనికి ఐటీడీఏ ద్వారా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి ఆర్ మచ్చలింగం, ఎంపీపీ కే రాజబాబు, స్థానిక సర్పంచ్ ఎస్ పూర్ణిమ, తో పాటుగా వివిధ పంచాయతీల సర్పంచ్లు, మండల వివిధ శాఖల అధికారులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో స్వతంత్ర డైరెక్టర్ గా

## బీజేపీ సీనియర్ నాయకుడు, సాగి కాశీ విశ్వనాథ రాజు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ బిజెపి సీనియర్ నాయకుడు, సాగి కాశీ విశ్వనాథ రాజు నేడు ప్రతిష్టాత్మకమైన స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో స్వతంత్ర డైరెక్టర్ గా నియమితులయ్యారు. కాశీరాజు 30 సంవత్సరాల నుండి పార్టీకి నమ్మకమైన సైనికుడుగా అనేక దశాబ్దాలుగా కృషి చేసిన వాయకుడు మరియు విధేయతకు పేరుగాంచిన నాయకుడు. అతను బి జె వై ఎం అధ్యక్షుడిగా కూడా పనిచేసారు. యువతను పార్టీలోకి తీసుకురావడానికి ఎంతగానో కృషి చేసారు, వరుసగా 2 సార్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మరియు 2018 నుండి 2020 వరకు రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ వైస్ ఛైర్మన్ గా, రాష్ట్ర కార్యదర్శిగా కూడా పనిచేశాడు. ఎన్నికల సమయంలో ఆయన బిజెపికి గట్టి ప్రచారం చేస్తూ, పార్టీని అట్టడుగు స్థాయి నుండి అభివృద్ధి చేసేందుకు చాలా మంది యువకులను ప్రతిభావంతులను బిజెపి పార్టీలో చేరేలా ప్రోత్సహిస్తున్నారు. 30 ఏళ్లకు పైగా పార్టీలో..

తాను చేసిన కృషిని గుర్తించి, ప్రతి ష్టాత్మక, స్టీల్ అథారిటీకి ఆఫ్ ఇండియా లిమిటెడ్ స్వతంత్ర డైరెక్టర్ గా నియమించినందుకు కేంద్ర పార్టీ, బీజేపీ మరియు ఆంధ్రప్రదేశ్ బీజేపీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పార్టీకి మరింత ఉత్సాహంతో సేవ చేస్తూనే ఉంటానని, ఆంధ్రప్రదేశ్ లో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కాశి రాజు తెలిపారు.

# బీసీల డెవలప్మెంట్ కోసం కృషి చేయాలి

**- వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘ సభ్యులకు శుభాకాంక్షలు**

**- భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యా నాయుడు**




విశాఖపట్నం : మన భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుని ఆంధ్ర ప్రదేశ్ వెనుక బడిన కులాల సంక్షేమ సేవా సంఘ సభ్యులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరిచారు. అనతరం మన ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం స్థాపన యొక్క కారణాలను వివరిం చడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంఘం లోని సభ్యులందరికీ శభా కాంక్షలు తెలియజేశారు. బీసీల డెవల ప్మెంట్ కోసం కృషి చేయాలని తెలియజేశారు.

# నేడు మెడికల్ క్యాంప్ ను జయప్రదం చేయండి



పరవాడ : నేడు ఉదయం తొమ్మిది గంటలకు 79వ వార్డు దేశపాత్రునిపాలెం శివ కార్ వాష్ సెంటర్ లో మెడి కవర్ హాస్పిటల్ వారి సౌజ న్యంతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయ డమైనది. ఈ మెడికల్ క్యాంప్ ను ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలనీ 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనువాస్ కోరారు.

దీనిలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ స్రవంతి రోగులకు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారు అన్నారు. కావున ఈ అవకాశ మును అందరూ వినియోగించు కోవాల్సి నందిగా కోరారు.

# 10వ తేదీన సత్యదేవుని హుండీలు లెక్కింపు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం శ్రీ స్వామివారి దేవ స్థానం హుండీలను సిబ్బంది తో మాస్కులు, గ్లౌజులు, శానిటైజర్స్ ను వినియోగించి బౌధిక దూరం పాటించుచూ ది.10-11-2021 వ తేదీన ఉదయం గం.7-30 ని.లకు తెరచుటకు సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్య నిర్వహణాధికారి ఉత్తర్వుల మేరకు యావన్మంది భక్తులకు, గ్రామస్థులకు తెలియ జేయడమైనది.

# ఘనంగా అజయ్ రాజ్ పుట్టిన రోజు వేడుకలు



పరవాడ : పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ సోదరులు అన్నంరెడ్డి అజయ్ రాజ్ జన్మదిన వేడుకులు ఘనంగా జరిగాయి. అయనకు హృదయ పూర్వకమైన హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నియోజక వర్గం అభివృద్ధికి సోదరుడి గా ఆయన వెన్నంటే ఉండి పెందుర్తి నియోజకవర్గానికి అభివృద్ధికి అహర్నిసలు శ్రమిస్తూ పార్టీ శ్రేణులను సమన్వయపరుస్తూ నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి విశేషమైన సేవలు అందిస్తున్న పెందుర్తి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ అన్నంరెడ్డి అజయ్ రాజ్ కి శనివారం రాంపురం అన్నంరెడ్డి గార్డెన్స్ లో పెందుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా టీమ్ సభ్యులు అందరూ మర్యాద పూర్వకంగా కలిసి కేట్ కటింగ్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసారు. అయన ఇటువంటి జన్మదిన వేడుకులు మరిన్నీ జరిపికోవాలానీ అకాక్షించారు.ఈ కార్యక్రమంలో ఈరుగుల లక్ష్మీప్రసాద్ ,ప్రవీణ్ , అశోక్ కుమార్, సునీల్ జోష్,నక్కా కిషోర్ కుమార్, ఈశ్వరరావు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుడ్ని దర్శించిన యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని యార్లగడ్డ.లక్ష్మీ ప్రసాద్ కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు.

# సయాటిక సమస్యకు హోమియో వైద్యం

సయాటిక శరీరంలో కెల్లా అతి పెద్ద నరం. ఎల్-4, ఎల్-5, ఎస్-1, ఎస్-2, ఎస్-3 వెన్ను పూసల నుంచి వెళ్లే నరాల మీద ఒత్తిడి పడిన కారణంగా కాలు వెనుక భాగంలో నొప్పి మొదలవుతుంది. దీనినే సయాటిక నొప్పి అంటాం. సాధారణంగా ఈ నొప్పి వీపు కింది భాగంలో మొదలై, పిరుదుల నుండి, ఆతరువాత తొడ కాలు వెనుక భాగం మడమల వరకు పాకుతూ ఉంటుంది. తిమ్మిర్లు రావడం, స్పర్శ తగ్గిపోవడం, మంటలు రావడం వంటి లక్షణాలతో పాటు నడిచే తీరులోనూ మార్పు వచ్చేస్తుంది.

ప్రపంచ వ్యాప్తంగా నేడు కొన్ని మిలియన్ల మంది సయాటిక బారిన పడుతున్నారు. వృద్ధులు మధ్యవయసు వారే కాదు యుక్తవయస్కుల్లోనూ కొందరు ఈ సమస్యకు గురవుతూ ఉంటారు. సయాటిక నొప్పి భరించలేనంత తీవ్రంగా ఉండడంతో పాటు ఒక దశలో అసలు కదల్లేని స్థితి కూడా ఏర్పడవచ్చు.

బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ అధ్యయనం ప్రకారం సయాటిక కారణంగా ప్రపంచ వ్యాప్తంగా సుమారు 62 శాతం మంది ఏవో కొన్ని సందర్భాల్లో తమ విధులకు హాజరు కాలేకపోతున్నారని తేలింది. నిజానికి సకాలంలో గుర్తించి సరియైన చికిత్స తీసుకుంటే ఈ సమస్యనుంచి బయటపడటం చాలా సులువు. సయాటిక అనగానే శస్త్ర చికిత్స అంటారేమోనని చాలా మంది భయపడుతూ ఉంటారు.

కానీ, ఆ అవసరం లేకుండానే కేవలం హోమియో మందులతోనే ఈ సమస్య తగ్గిపోతుంది. మందులతో పాటే యోగా, ఫిజియో థెరపీ కూడా తీసుకుంటే సమస్యను సమూలంగా నివారించవచ్చు.

సయాటిక శరీరంలో కెల్లా అతి పెద్ద నరం. ఎల్-4, ఎల్-5, ఎస్-1, ఎస్-2, ఎస్-3 వెన్ను పూసల నుంచి వెళ్లే నరాల మీద ఒత్తిడి పడిన కారణంగా కాలు వెనుక భాగంలో నొప్పి మొదలవుతుంది. దీనినే సయాటిక నొప్పి అంటాం. సాధారణంగా ఈ నొప్పి వీపు కింది భాగంలో మొదలై, పిరుదుల నుంచి, ఆతరువాత తొడ కాలు వెనుక భాగం మడమల వరకు పాకుతూ ఉంటుంది. తిమ్మిర్లు రావడం, స్పర్శ తగ్గిపోవడం, మంటలు రావడం వంటి లక్షణాలతో పాటు నడిచే తీరులోనూ మార్పు వచ్చేస్తుంది.

ఎందుకిలా ? - నర్వ్ కంప్రెషన్: నరాల మూలాల ( నర్వ్ రూట్స్) మీద ఒత్తిడి పడటం.

- స్పైనల్ డిస్క్ హెర్నియేషన్ : ఎల్-4, ఎల్-5 నరాల మూలాలు ఒత్తిడికి గురై సరైన భంగిమలో వంగడం వీలు కాక పక్కకు జరగడం.
- స్పైనల్ స్టీనోసిస్: ఎముకల్లో ఏర్పడే స్పర్శ వల్ల వెన్నుముక ఒత్తిడికి లోనుకావడం.
- పైరిఫార్మిస్ సింద్రోమ్ : దెబ్బలు, గాయాలు తగిలిన కారణంగా పిరిఫార్మిస్ కండరం నర్వ్‌రూట్ ఒత్తిడికి గురికావడం
- సాక్రోఇలియక్ జాయింట్ డిస్క్ ఫంక్షన్ : శరీర శ్రమ, వ్యాయామం లేకపోవడంతో కీళ్లు సరిగా పనిచేయకపోవడం
- గర్భం : నిండు గర్భిణితో ఉన్నప్పుడు అంటే చివరి నెలలో శిశువు బరువు పెరిగి నర్వ్ రూట్స్ ఒత్తిడికి లోనవడం వంటి కారణాలతో సయాటిక నొప్పి వస్తూ ఉంటుంది.

పరీక్షలేమిటి ?

కొన్ని రకాల వ్యాయామాలు చేయించడం ద్వారా డాక్టర్ సయాటిక సమస్యను నిర్ధారిస్తారు.

ట ఎంఆర్ ఐ స్కాన్ ద్వారా డిస్క్ హెర్నియేషన్, డిస్క్ ప్రొలాప్స్ వంటి సమస్యల నిర్ధారణ అవుతుంది. ఏ నరం ఎక్కడ ఒత్తిడికి గురవుతోందో కూడా తె లిసిపోతుంది.

నొప్పి వచ్చిన ప్రతి సారీ చాలా మంది మెడికల్ షాప్ వెళ్లి ఏదో ఒక మాత్ర తెచ్చేసుకుని వేసుకుంటూ ఉంటారు. కాస్త ఉపశమనం అనిపించగానే అసలు చికిత్స విషయంలో నిర్లక్ష్యంగా ఉండిపోతారు. ఇలా ఎక్కువ కాలం మాత్రలతో గడిపేస్తే ఒక దశలో అసిడిటి, అల్సర్, వంటి జీర్ణాశయ సమస్యలు రావ చ్చు.


హోమియో వైద్యం

ముందు ఎక్స్‌రే, ఎంఆర్‌ఐల రిపోర్టుల ఆధారంగా సయాటికా నిర్ధారణ అయితే శస్త్ర చికిత్స లేకుండానే ఈ సమస్య మందులతో పూర్తిగా తగ్గిపోతుంది. రస్టాక్స్: కొందరికి కండరాలు వాచి నొప్పి రావడం, నొప్పితో పాటు తిమ్మిర్లు, నరం బిగుసుకుపోయి నొప్పి తొడలనుంచి కిందికి వ్యాపిస్తూ ఉంటుంది. కూర్చుని లేవగానే నొప్పి తీవ్రమవుతుంది. కొద్దిసేపు నడవగానే త గ్గిపోతుంది. ఇలాంటి వారికి రస్టాక్స్ మందు బాగా పనిచేస్తుంది. సర్వైకల్ స్పాండి లోసిస్, లుంబార్ స్పాండిలోసిస్ సమస్యలను కూడా ఈ మందు బాగా తగ్గిస్తుంది.

కోలోసింథ్ : కొందరిలో నరాలు లాగినట్లయి నొప్పి మరీ తీవ్రంగా ఉంటుంది. నొప్పి పిరుదుల నుంచి మొదలుకుని మోకాలు, పాదం దాకా పాకుతుంది. నడచినా, ఆ భాగాన్ని ముట్టుకున్నా, చల్లటి వాతావరణంలో ఉన్నా నొప్పి ఎక్కువవుతుంది. వేడి కాపడం వల్ల కొంత ఉపశమనం కలుగుతుంది. కుడి కాలికి వచ్చే సయాటికకు ఈ మందు చక్కగా పనిచేస్తుంది.




# ఉద్యోగస్తులు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలు - నివారణ !



ప్రస్తుత జీవన శైలి చాలా కష్టంగా మారుతున్నది. ఉరుకుల పరుగుల జీవితంతో చాలా మంది అనేక సమ స్యలను ఎదుర్కొంటు న్నారు. ముఖ్యంగా పనిచేసే ఉద్యోగస్తులు సరైన ఆహారం, విశ్రాంతి, నిద్ర, లేకపోవడం వల్ల అనే ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తోంది. ప్రస్తుత కార్పొరేట్ రంగంలో బిజీబిజీ జీవితాలు, టార్గెట్లు, డే అండ్ నైట్ షిఫ్టులు వల్ల వెన్నునొప్పి మొదలకొని, మానసిక, భౌతిక ఆరోగ్యాన్ని దెబ్బతీసే ఒత్తిడి వరకూ అనేక రకాలైన జబ్బుల భారీన పడాల్సి వస్తోంది. మరియు ప్రస్తుత రోజుల్లో పనిచేసే ఉద్యోగస్తువులు ఇటువంటి ఆరోగ్యసమస్యలను లెక్క చేయకుండా..వారి అలవాట్లు, అభిరుచుల, ప్రాశ్చ్యాత్య పోకడలతో అనారోగ్యాలకు స్వాగతం పలుకుతున్నారు. ఉదాహరణకు, చాలా మంది పనిచేసే ఉద్యోగస్తులు హెల్తీ డైట్ ను పాటించరు. దాంతో అనేక రకాల అనారోగ్య సమస్యలను అంటే ఉన్నట్లుండి బరువు పెరగడం, అనీమియా, హార్మోనుల అసమతుల్యత, దాంతో మహిళల్లో రుతుక్రమ సమస్యలు ఇంటివంటి మరికొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఉద్యోగస్తులకు మరో చెడు అలవాటు సరైనా వ్యాయమం లేక పోవడం వల్ల కూడా అనేక ఆరోగ్య సమస్యలు(బాడీపెయిన్స్, రక్తప్రసరణ సరిగా జరగకపోవడం, అలసట, తలనొప్పి)కు దారితీస్తోంది. ఎక్కువ సమయం కంప్యూటరల్ల ముందు కూర్చొనే పనిచేయడం వల్ల ఆనారోగ్యలక్షణాలు మరిన్ని పెరుగుతాయి. ఎక్కువసమయం కూర్చొవడం వల్ల మెడనొప్పి, వెన్నునొప్పి, కళ్ళ మసకలు బారడం, బాన పొట్ట వంటి లక్షణాలు ఎదుర్కోక తప్పదు. ప్రస్తుత జనరేషన్ లో వందకి తొంబైశాతం కంప్యూటర్లు లేదా ల్యాప్ టాప్ లకు అడిక్ట్ అయిపోయుంటారు. క్రమం తప్పకుండా వీటి ముందు కూర్చోవడం వల్ల కంటి ఆరోగ్యం దెబ్బతింటుంది. దాంతో అనేక సమస్యలు ఎదుర్కోవల్సి వస్తుంది. ఇక చాలా మందికి నైట్ షిఫ్టులు, లేదా లేట్ నైట్ వర్క్ వల్ల కూడా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది. నిద్రలేమి వల్ల కూడా ఆరోగ్యం దెబ్బతి అనారోగ్యపాలు చేస్తుంది. మరి పనిచేసే వారికి సాధారణంగా ఎదురయ్యే అనారోగ్య సమస్యలు ఒక సారి పరిశీలించండి...

**మెడనొప్పి:** కంప్యూటర్ ముందు ఎక్కువ సమయం గడపడం వల్ల మెడ నొప్పి ఎక్కువగా బాధిస్తుంది. అందువల్ల మద్య మద్యలో చిన్న విరామాలు తీసుకోవడం వల్ల కండరాలకు కొంత సడలింపు జరిగి రక్తప్రసరణ జరుగుతుంది.

**కళ్ళు మండుట:** కంప్యూటర్ లేదా ల్యాప్ టాంప్ ముందు కూర్చొని ఎక్కువ సమయం స్క్రీన్ వైపు తదేకంగా చూడటం వల్ల కళ్ళు మంటకు దారితీసి, కళ్ళు ఎర్రగా మారుతాయి. కాబట్టి ప్రతి గంటకొకసారి ద్రుష్టిని పక్కకు మరల్చడం చాలా అవసరం. లేదా ఒక రెండు నిముషాలు బ్రేక్ తీసుకోండి. సీట్లోనే వెనకు కూర్చొని కళ్ళను రెండు నిముషాల పాటు మూసుకొని విశ్రాంతి కల్పించండి.

**అకలిలేకపోవడం:** ఉదయం సమయంలేదనో లేదా మీటింగ్స్ వల్లనో మీరు సరైన టైంలో ఆహారం తీసుకోకపోవడం వల్ల ఆకలి తగ్గిపోతుంది. ఇది ఒక అలవాటుగా మారి, తర్వాత ఆరోగ్య సమస్యలు, అజీర్ణం తలెత్తుతుంది.

**అజీర్ణం:** ఒక్కసారిగా ఎక్కువ ఆహారాన్ని తీసుకొన్నప్పుడు తప్పనిసరిగా చిన్న నడక చాలా అవసరం. కొన్ని సందర్భాల్లో మీరు తీసుకొనే పెద్దమొత్తం ఆహారం మిమ్మల్ని మీ సీట్లో నుండి కదలివ్వదు. అలాగే కూర్చొంటే అజీర్ణంకు దారితీస్తుంది.

**బెల్లీ ఫ్యాట్:** ఆఫీస్సుల్లో జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల అదనపు బరువు పెరుగుతారు. ఆఫీసుల్లో చాలా మంది ఫ్రైడ్ స్నాక్స్ మరియు ఫాస్ట్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల అధిక బరువుకు దారితీస్తుంది. మరి బెల్లీ ఫ్యాట్ తగ్గించాలంటే లోక్యాలరీ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవాలి.



**తలనొప్పి:** పని ఒత్తిడి వల్ల వచ్చే సాధారణ అనారోగ్య సమస్య తలనొప్పి. కొంతమందైతే ఏకంగా మైగ్రేన్ తలనొప్పితో బాధపడాల్సి వస్తుంది. ఇది ఒత్తిడి వల్ల ఎక్కువ అవుతుంది.

**ఒత్తిడి:** పనిచేసే వారిలో చాలా ఎక్కువగా సహజంగా కనిపించే ఆరోగ్య సమస్య స్ట్రెస్(ఒత్తిడి). ఒత్తిడి ఎక్కువగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురౌతాయి. ఒత్తిడి వల్ల ఫిజికల్ గాను, మెంటల్ గాను సమస్యలను ఎదుర్కొంటారు. కాబట్టి సాధ్య మైనంత వరకూ ఒత్తిడి తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి.

**నిద్రలేమి:** లేట్ నైట్ వరకూ పనిచేయడం లేదా సరిగా విశ్రాంతి తీసుకోకపోవడం వల్ల నిద్రలేమి సమస్య ఎదురౌవుతుంది. పని ముఖ్యమే, కానీ శరీరానికి మరియు మైండ్ కు నిద్రకూడా అంతకంటే ముఖ్యం అని తెలుసుకోవాలి.

**బ్యాక్ పెయిన్:** వెన్నునొప్పి పనిచేసే ఉద్యోగస్తులు అధికంగా బాధించే ఆరోగ్య సమస్యలో ఒకటి. కాబట్టి మీరు కూర్చొనే, భంగిమ, కీబోర్డ్ పొజిషన్ సరిగా చూసుకోవాలి. **వ్యాయం లేకపోవడం:** చాలా మంది పనిచేసే ఉద్యోగస్తులు ఉదయం లేవడానికి చాలా బద్దకిస్తారు. ఆ బద్దకాన్ని పక్కన పెట్టి రోజుకు అరగంట వ్యాయామం చేయడం చాలా అవసరం. ప్రతి రోజూ వ్యాయామం చేయడం వల్ల అనేక ఆరోగ్యప్రయోజనాలను పొందవచ్చని మీకు తెలిసుండకపోవచ్చు. అంతే కాదు , వ్యాయామం వల్ల శరీరం మొత్త రక్తప్రసరణ వల్ల గుండె మరియు మైండ్ ఆరోగ్యంగా ఉంటుంది. మరియు ఒత్తిడి నుండి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది.

# యవ్వనం.. మార్గదర్శకత్వం

మనిషి జీవితంలోని వివిధ దశలలో యుక్త వయస్సు (టీనేజ్) ఎంతో కీలకమైనది. ఈ వయస్సులో ఎన్నో ఆశలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకురకడానికి పరుగులు పెడుతుంటారు. ఈ వయస్సులోనే వారి శరీరంలో ఊహించని మార్పులు చోటుచేసుకోవడం గమనార్హం.

దీంతో వారికి బయటి ప్రపంచంతో పరిచయం పెట్టుకోవాలని కూడా తహతహలాడుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి తల్లిదండ్రుల తోడు అవసరం. కాని కొంతమంది వారికి వారే వేరొక తోడు కోసం వెతుకులాడుతుంటారు. ఈ వయస్సులో వారిని ముందుకు నడిపించడానికి ఒక మార్గదర్శకుడు లేక మార్గదర్శకురాలు కావలంటున్నారు మానసిక వైద్యనిపుణులు.

అది తల్లిదండ్రులు కావచ్చు లేదా స్నేహితులు కావచ్చు. వీరిలో ఎవరైనా కూడా వారికి తోడుగా వుండాలని కోరుకుంటుంటారు.

యుక్త వయస్సులోకి ప్రవేశించిన పిల్లల్లో శారీరకంగా, మానసికంగానే కాకుండా వారి ఆలోచనలలో కూడా చాలా మార్పులు సంభవిస్తాయి. ఈ వయస్సులో వారికి బయటి ప్రపంచం ఆకర్షణీయంగా కనపడుతుంది. లోకం కొత్త కొత్తగా కనపడుతుంది.

దీంతో వారిలో హింస, కోపం, మద్యం తీసుకోవడం, వివిధ మత్తు పదార్థాలకు బానిస కావడం, అమ్మాయిలు...అబ్బాయిల పట్ల, అబ్బాయిలు...అమ్మాయిల పట్ల ఆకర్షితులవడం తదితర మార్పులు సంభవిస్తాయి. ఇలాంటి తరుణంలో వారికి మంచి మార్గదర్శకులు లభించకపోతే వారు చెడు మార్గాల వైపు ఆకర్షితులౌతారు. దీంతో వారి భవిష్యత్తు అంధకార కూపంలో మునిగి పోతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

యుక్త వయస్సు (టీనేజ్) లో ఏర్పడే స్నేహాల వలన వారి జీవితం ఆధారపడి వుంటుంది. అది తమ జీవితాన్ని స్వర్ణమయం చేసుకోవచ్చు లేదా అంధకారమయంగాకూడా చేసుకోవచ్చు. ఈ వయస్సులో పిల్లలు తమ కోపిష్టి తల్లిదండ్రులను ఏమాత్రం సమర్థించరు. వారికి కావాల్సింది మంచి తోడు, మార్గదర్శకులని పరిశోధకులు తెలిపారు.

మరి మామాట కూడా కాస్త వినండి...

యుక్త వయస్సులోవున్న పిల్లలను తమ తల్లిదండ్రులు ఇంకా చిన్న పిల్లలుగానే చూస్తారు. ఆ తర్వాత వారు కాస్త సర్దుకుంటారని ఊరుకోకూడదు. అది తల్లిదండుల అపోహనని విశ్లేషకులు పేర్కొన్నారు. నేటి పిల్లలే రేపటి పెద్దలు. వారికున్న స్వాతంత్ర్యానికి భంగం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

వారిని ఓ కంట కనిపెట్టడం మంచిది. అంతే కాని తీవ్రంగా మందలించడం, దూషించడం చేయకూడదు. వారితో సానుకూలంగా వ్యవహరించాలే తప్ప కఠినంగా ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవహరించకూడదని వారు పేర్కొన్నారు.

యుక్తవయస్సులోకొచ్చిన తర్వాత వారికి ప్రేమ, సెక్స్‌కోరికల పట్ల విపరీతమైన కోరికలు కలుగుతాయి. తమ శరీరంలో జరిగే మార్పులు పరిశర ప్రభావాలను వారు నిత్యం గమనిస్తుంటారు. దీంతో అదేంటో తెలుసుకోవాలనే తపన విపరీతంగా వుంటుంది.

ఇలాంటి సమయంలో వారికి ఓ తోడు అవసరం. ఈ సందర్భంలో తల్లిదండ్రులు తమ పిల్లలతో ఓ స్నేహితునిగా మెలగడానికి ప్రయత్నం చాలి. దీంతో వారి మనసులోనున్న అలజడికి సమాధానంగా మీ స్నేహం వారికి తోడ్పాటవుతుంది. వారికి ఇంకేవైనా సమస్యలు వచ్చినప్పడు వాటిని పరిష్కరించడానికి ప్రయత్నించండి.

మీ ఆప్తుల సలహాలు తీసుకోవచ్చు

ఒక వేళ మీ పిల్లలు వారి ఆరోగ్యం, ప్రేమ, తదితర విషయాలకు సంబంధించి మీతో మాట్లాడడానికి సంకోచిస్తుంటే మీకు పూర్తిగా నమ్మకస్తులైన ఆప్తులతో మాట్లాడి వారి ద్వారా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించండి. దీంతో మీ పిల్లలు తమ మనసులోనున్న బరువును తగ్గించిన వారవుతారు.



మీకు సహాయపడే ఆ ఆప్తుడు లేదా ఆప్తురాలు బయటివారే కానవసరం లేదు. మీ కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు కావచ్చు. వీలైతే వైద్యులు, మానసిక సలహా నిపుణుల అవసరం కూడా తీసుకోవచ్చు. ఇలా చేస్తే వారి మానసిక పరిస్థితిని మీరు అర్థంచేసుకుని వారికి తోడుగా నిలబడగలరు. మీకున్న ప్రతి సమస్యను బాధలను సంయమనంతో పరిష్కరించుకోవచ్చు. మీరు మీ పిల్లల యొక్క ప్రశ్నలకు సరైన సమాధానాలను ఇవ్వకుండా వారితో కోపంగా వ్యవహరిస్తే మీరు వారి మనసును గెలవలేరు. అంటే మీ పట్ల వారికి ఏ మాత్రం ప్రేమాభిమానాలుండవు.

జీవితంలో ఎవరి తోడైనా కావచ్చు. ఆ తోడు జీవితాన్ని పూలపాన్పు చేయనూవచ్చు లేదా ముళ్ళపొదలుగానూ మార్చవచ్చు. మీ టీనేజ్ పిల్లలతో ఓ క్రమశిక్షణ కలిగిన తల్లిదండ్రులుగానే కాకుండా స్నేహితులుగా మెలగడానికి ప్రయత్నంచండి.

దీంతో వారు మిమ్మల్ని మార్గదర్శకులుగా భావించి వారి జీవితంలో మీరు రోల్ మోడల్‌గా మారడానికి ప్రయత్నించినవారవుతారు. అంతేగాని వారితో ఎట్టి పరిస్థితుల్లోనూ శత్రువులలాగా, కోపిష్టులుగా వ్యవహరించకండి.

ఇంతే కాదండోయ్ వారిని ఎల్లప్పుడూ ప్రోత్సహించడానికే ప్రయత్నించండి. దీంతో వారిలో సానుకూల ధోరణి అలవడి వారు జీవితంలో అభివృద్ధి చెందడానికి దోహదపడిన వారౌతారని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

# స్నేహం లాభాపేక్షను కోరదు

ఒకానొక రోజున ఓ లేడిపిల్లలకు అలా నది ఒడ్డుకు వెళ్లి షికారు చేయాలనిపించింది. అనుకున్నదే తడవుగా నదీ తీరానికి వెళ్లిన లేడిపిల్ల హాయిగా తిరగసాగింది. అలా పచార్లు చేస్తుండగా దానికి నీటిలో పెద్ద చేప ఒకటి కనిపించింది. నీళ్ళల్లో నుండి పైకి ఎగురుతూ, కిందికి పడుతూ ఉండే చేపను చూసిన లేడి పిల్లకు భలే ముచ్చటేసింది.

చేప ఫీట్లను చాలాసేపు అలాగే చూస్తుండిపోయిన లేడిపిల్లకు ఓ అద్భుతమైన ఆలోచన వచ్చింది. అదేంటంటే... నీటిలో ఇలా విన్యాసాలు చేసే చేపతో, నేలపైన చెంగు చెంగున గంతులేయగలిగే తాను స్నేహం చేస్తే ఎలా ఉంటుందని మనసులో అనుకుంది లేడిపిల్ల. అలా అనుకున్న లేడిపిల్ల చేపను పిలిచి తన మనసులోని మాటను బయటపెట్టింది. అమ్మో.. భూమిమీద తిరిగే ఈ జంతువుతో నాకేమైనా ప్రమాదం సంభవిస్తే అని ఆలోచించిన చేపపిల్ల, అయినా ఈ లేడిపిల్ల తననేమీ చేయదులే అని మనసులోనే అనుకోసాగింది చేప. కాసేపటి తరువాత లేడిపిల్ల అభ్యర్థనకు చేప తన అంగీకారాన్ని తెలిపింది.

స్నేహమేరా జీవితం...!


ఎలాంటి లాభాపేక్షా లేకుండా చేసేదే స్నేహం కాబట్టి, నువ్వేమీ బాధపడవద్దు, మనం ఎప్పటికీ స్నేహితులుగానే ఉందామని చెప్పి, చెంగు చెంగున ఎగురుకుంటూ అడవిలోకి వెళ్లిపోయింది అందాల లేడిపిల్ల.

ఇంకేముంది చేప, లేడిపిల్ల ఇద్దరూ మంచి స్నేహితుల యిపోయారు. ప్రతిరోజూ అవి రెండూ కలుసుకుని నీటిలో విశేషాలను, భూమిపైన విశేషాలను కథలు కథలుగా చెప్పుకుని సంతోషపడుతుండేవి. చేప తనకు తెలిసిన ఫీట్లను రోజుకొకటి చేసి చూపిస్తుంటే లేడిపిల్లకు చెప్పలేనంత సంతోషం కలిగేది. అలాగే లేడిపిల్ల గంతులేస్తూ ఎగరటం చూసి చేపకు కూడా చెప్పలేనంత ఆనందం కలిగేది. ఇలా గడు స్తుండగా ఒకరోజు నది ఒడ్డున కూర్చొని నీటిలోని చేపతో కబుర్లు చెబుతున్న లేడిపిల్లపైకి తోడేలు ఒకటి దాడి చేసింది. అయితే వెంటనే తేరుకున్న లేడిపిల్ల తన శక్తికొద్దీ దాంతో పోరాడింది.

అయితే నదీ తీరంలో ఇసుక ఎక్కువగా ఉండటంతో అది అంతగా నిలదొక్కుకోలేక పోయింది. వెంటనే తనకు ఏదైనా సాయం చేయమని చేపని అడిగింది. అయ్యో...! మిత్రమా.. నేను నీటిలో ఏమైనా సరే చేయగలనుగానీ, నేలమీదకు వస్తే నేను ఏమీ చేయలేను సరికదా, కాసేపట్లోనే చచ్చిపోతానని చెప్పింది చేప. అవును కదా అనుకున్న లేడిపిల్ల ఏలాగోలా తోడేలును నిలవరించింది. ఎంతసేపటికీ దారిలోకి రాని లేడిపిల్లను వదిలేసి తోడేలు ఎంచక్కా పారిపోయింది. అప్పుడు మిత్రమా... నువ్వు ఆపదలో ఉన్నప్పుడు నేను ఆదుకోలేక పోయాను. ఇక మన స్నేహానికి అర్థమేముంటుంది చెప్పు.

అందుకే నేను నీకు మిత్రుడిగా ఉండేందుకు తగనని చెప్పి బాధపడింది చేప. ఇది విన్న లేడిపిల్ల, నువ్వు నేలపైన పోరాడగలిగితే నా దారిన నన్ను వదిలేసేదానివి కాదు కదా, ఒకవేళ నీటిలో ఏదయినా ఆపద జరిగితే, నేను కూడా నీకు సాయం చేయలేను కదా...! అంటూ ఓదార్చింది. ఇంకా... నువ్వు నీటిలో అయితే ఎలాగోలా నన్ను కాపాడేదానివి, నేను కూడా నేలపైనే కదా ఏమైనా చేయగలను. కాబట్టి నువ్వేమీ బాధపడాల్సింది లేదు మిత్రమా అని చేపతో అంది లేడిపిల్ల. ఎలాంటి లాభాపేక్షా లేకుండా చేసేదే స్నేహం కాబట్టి, నువ్వేమీ బాధపడవద్దు, మనం ఎప్పటికీ స్నేహితులుగానే ఉందామని చెప్పి, చెంగు చెంగున ఎగురుకుంటూ అడవిలోకి వెళ్లిపోయింది అందాల లేడిపిల్ల.

# 8న స్వరూపానందేంద్ర స్వామి జన్మదిన మహోత్సవం




విశాఖపట్నం : ఈనెల 8న స్వరూపాన ందేంద్ర స్వామి జన్మదిన మహెూత్సవం ఈ నెల 8వ తేదీన నాగుల చవితి పండుగ రోజుల విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారి జన్మ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. చినముషిడివాడలోని విశాఖ శ్రీ శారదాపీఠంలో ఈ మేరకు భారీ ఏర్పాట్లు చేపట్టారు.

పీఠం ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. స్వరూపానందేంద్ర స్వామి జన్మదినోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు చేపట్టేలా భక్తులు, పీఠం ట్రస్టీలు ప్రణాళిక రచించారు. అలాగే, ఆవహంతీ హెూమం, అయుష్య సమం చేపడుతున్నారు. వేదఘోష వినిపించిన ప్రాంతం సుభిక్షమవుతుందన్న విశ్వాసంతో స్వరూపానందేంద్ర స్వామి జన్మదినోత్సవం సందర్భంగా భారీ ఎత్తున వేద సభ నిర్వహించ తలపెట్టారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వేదపండితులు వేదసభకు హాజరవుతారు. నాలుగు వేదాలు, వివిధ శాఖలతో కూడిన పండితులంతా వేద సభలో భాగస్వా ములవుతారు. స్వామీజీ జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేయడం శ్రీ శారదాపీఠం ఛారిటబుల్ ట్రస్టుకు ఆనవాయితీ. అందులో భాగంగానే ఈ ఏడాది చీరల పంపిణీ కోసం వందలాది మందికి కూపన్లను అందజేశారు. స్వరూపానందేంద్ర స్వామి జన్మస్థలం శ్రీకాకుళం జిల్లా దేరసాంలోనూ పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. విశాఖలోని మానసిక వైద్య ఆసుపత్రి, ఘోషా హాస్పిటల్, కేజీహెచ్ వద్ద రోగుల సహాయకులకు అన్నదానం చేయనున్నారు. వీటితోపాటు స్వామీజీ శిష్యులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలతో పాటు ఢిల్లీలోను సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. విశాఖ శ్రీ శారదాపీఠ పాలిత ఆలయాల్లోనూ హెూమాలు, యాగాలు చేపట్టి సేవా కార్యక్రమాలు నిర్వహించదలిచారు. విశాఖ శ్రీ శారదాపీఠం భక్తులు నిర్వహించే పండుగల్లో స్వామీజీ జన్మ దిన మహెూత్సవం ప్రధానమైంది.

# ఎస్ఓపి ప్రకారం వినియోగదారులకు సేవలందించాలి

**- ఏపీఈఆర్సీ సమీక్షలో ఛైర్మన్ సి.వి.నాగార్జున రెడ్డి**





విశాఖపట్నం : విద్యుత్ వినియోగదారులకు ఎస్ ఓ పి (స్టాండర్డ్స్ ఆఫ్ పెర్ఫార్మన్స్) ప్రకారం సేవలందించాలని ఏపీఈఆర్సీ ఛైర్మన్ సి.వి.నాగార్జునరెడ్డి విద్యుత్ పంపిణీ సంస్థలకు సూచించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు వినియోగదారులకు అందిస్తున్న సేవలపై సమీక్షించేందుకు నాలుగు రోజుల రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్ సి) ఛైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు పి.రాజగోపాలరెడ్డి, ఠాకూర్ రామసింగ్.. ఈపిడిసిఎల్ కు విచ్చేసారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పెదవాల్తేరులోని స్కాడా సెంటర్‌ను, ఔటర్ హార్బర్‌లోని ఆటోమేటెడ్ సబ్ స్టేషన్, ఎం.వి.పి. కాలనీ ఔట్ డోర్ సబ్ స్టేషన్ల పనితీరును, నగరంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న భూగర్భ విద్యుత్తు కేబుల్ వ్యవస్థ పనులను, సంస్థ కార్పొరేట్ కార్యాలయంలోని సెంట్రలైజడ్ కాల్ సెంటర్లను శనివారం సందర్శించారు.

అనంతరం కార్పొరేట్ కార్యాలయంలో ఈపిడిసిఎల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత సంస్థ వినియోగదారులకు అందిస్తున్న సేవలకు సంబంధించిన సమాచారాన్ని ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏపీఈఆర్ సి సభ్యులకు వివరించారు. వినియోగదారులు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1912 ఐవీఆర్ఎస్, సీసీసీ-ఎగ్జిక్యూటివ్, ఈపిడిసిఎల్ మొబైల్ యాప్, హెచ్‌టీ-మొబైల్ యాప్, www.apeasternpower.com వెబ్ సైట్ లో ఆన్లైన్ కంప్లైంట్ ఆప్షన్ ద్వారా, వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ఫిర్యాదు చేస్తున్నారని సిఎండి తెలిపారు. వీటిలో ప్రధానంగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లోవోల్టేజీ సమస్య లు, విద్యుత్ ప్రమాదాలు, పనిచేయని ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ తీగలు వేలాడటం లేదా తెగి పడటం, విద్యుత్ స్తంభాలు వంగిపోవడం లేద పడి పోవడం, విద్యుత్ బిల్లుల్లో సమస్యలు మొదలైన వాటికి సంబంధించిన ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని క్షేత్రస్థాయి సిబ్బంది సకాలంలో పరిష్కరించి వాటి సమాచారాన్ని వినియోగదారులకు తెలియచేసి వారినుంచి అభిప్రాయాలు తీసుకొంటున్నారని సిఎండి వివరించారు. వినియోగదారులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా అందించడమే విద్యుత్ పంపిణీ సంస్థల లక్ష్యం కావాలని ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి ఈ సందర్భం గా పేర్కొన్నారు. సెంట్రలైజడ్ కాల్ సెంటర్ పనితీరును ఈఆర్సీ ఛైర్మన్ సి.వి.నాగార్జునరెడ్డి అభినందిస్తూ వినియోగదా రులకు మరెన్నో ఉన్నత సేవలందించేందుకు సెంట్రలైజడ్ కాల్ సెంటర్ వ్యవస్థను మరింత పటిష్టపరుచుకోవాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1912కి మరింత ప్రాచుర్యం కల్పించేందుకు



ప్రతి జిల్లాలో అవగాహనాకేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ /వార్డు సచివాలయ వ్యవస్థలోని ఎనర్జీ అసిస్టెంట్ల (జెఎల్ ఎం గ్రేడ్-II) ద్వారా విద్యుత్ సేవలపై వినియో గదారుల సంతృప్త స్థాయిపై సమగ్ర సర్వే నిర్వహించాలని విద్యుత్ పంపిణీ సంస్థలకు దిశానిర్దేశం చేశారు. ఈ సర్వే ద్వారా వినియోగదారులకు మరింత సేవలు అందించాల్సిన అవసర మేంటో తెలుస్తుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఏపీఈపీ డీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోషరావు, డైరెక్టర్లు కె.రాజబాపయ్య, బి.రమేష్ ప్రసాద్, డి.చంద్రం, సీజీఎంలు సి.శ్రీనివాసమూర్తి, ఓ.సింహాద్రి, ఎం.సుమన్ కళ్యాణి, విశాఖపట్నం ఎస్ఈ ఎ.వి.వి.సూర్య ప్రతాప్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాసంకల్ప యాత్ర 4 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా

# పలు సామాజిక కార్యక్రమాలు

**- విశాఖ ఉత్తర నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు చేపట్టిన కె కె రాజు**



అక్కయ్యపాలెం : ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు ఆద్వర్యంలో ఉత్తర నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా తాటిచెట్లపాలెం శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారు దేవాలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి ధర్మా నగర్ వరకు పాదయాత్ర చేశారు. అక్కడ స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత కొత్తగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం వల్ల ప్రజలు పడుతున్న బాధలను చూసిన వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆనాడు ప్రజాసంకల్పయాత్ర చేపట్టి తద్వారా ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారని అన్నారు. తద్వారా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి ప్రజల ఆశయాలకు అనుగుణంగా పథకాలను రూపొందించి వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పి.గన్నవరం ఎమ్మెల్యే చిట్టిబాబు, రాష్ట్ర ఫైబర్ నెట్ ఛైర్మన్ గౌతం రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ శశికళ, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మరెడ్డి,సారిపిల్లి గోవింద్,ఆళ్ళ లీలావతి, శ్రీనివాస్, పి.ఉషశ్రీ,కంటిపాము కామేశ్వరి,రెయ్యి వెంకటరమణ,బర్కత్ అలి, చల్లా రజని మరియు ఈశ్వరావు, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు ఇంచార్జ్ లు పైడి రమణ,నీలి రవి,జి.వి రమణి, గుజ్జు వెంకటరెడ్డి, కె.పి.రత్నాకర్, షేఖ్ జుబేర్, డి.శ్రీనివాసరావు,పెడాడ రమణి కుమారి, రాష్ట్ర,పార్లమెంట్, సిటీ నాయకులు,రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు,బూత్ కన్వీనర్లు, సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్

- ముందుగా గుర్తించిన ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు
- వాహన తనిఖీలు చేపట్టిన ప్రత్యేక బృందాలు
- పోలీసు జాగిలాలతో తనిఖీలు నిర్వహించిన పోలీసు బృందాలు
- విశాఖపట్నం జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు





విశాఖపట్నం రూరల్ : చట్ట వ్యతిరేక గంజాయి, అక్రమ మద్యం మరియు ఇతర నిషేదిత ప్రేలుడు పదార్థాల రవాణా నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు నవంబరు 5,6 తేదీ లలో ప్రత్యేక డ్రైవ్ చేస్తున్నామని విశాఖపట్నం రూరల్ ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు తెలిపారు. విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతంలో పరివర్తన కార్యక్రమంలో భాగంగా పోలీసులు గంజాయిని అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తూ, గంజాయి తోటలను ధ్వంసం చేస్తున్న నేపథ్యంలో గంజాయి అక్రమ రవాణాదారులు ఇతర ప్రాంతాల మీదుగా గంజాయిని తరలించే అవకాశం ఉన్నట్లుగా గుర్తించిన పోలీసు అధికారులు వారి చర్యలను అడ్డుకొనేందుకు జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా అక్రమ రవాణాకు అవకాశం ఉన్న మార్గాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టి, ఆర్టీసి బస్సులు, లారీలు, కార్లు, స్టేజి క్యారియర్ మరియు ఇతర వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అదే విధంగా స్నిఫర్ డాగ్స్ తో రైల్వే స్టేషన్లు, బస్సు స్టాండుల్లో లగేజీలను తనిఖీ చేసారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లోను, అంతర రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, స్థానిక పోలీసులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల్లో గంజాయి పట్టుబడుతుండడంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేసారు. జిల్లాలో సబ్ డివిజన్ అధికారులు ఏఎస్పీ చింతపల్లి తుషార్ డుడి, ఏఎస్పీ పాడేరు పి.జగదీష్,ఏఎస్పీ నర్సీపట్నం మణికంఠ చందోలు మరియు డిఎస్పి అనకాపల్లి బి.సునీల్ ఈ ప్రత్యేక డ్రైవ్ ను పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ లు ఎస్.హెచ్.ఓ లు సిబ్బంది, పోలీసులు క్రియాశీలక పాత్ర పోషించినట్లుగా జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు తెలిపారు.

# టి20 ప్రపంచకప్ అనంతరం.... అంతర్జాతీయ క్రికెట్‌కు బ్రేవో గుడ్‌బై



అబుదాబి: వెస్టిండీస్ ఆల్‌రౌండర్ డ్వైన్ బ్రేవో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పనున్నాడు. టి20 ప్రపంచకప్‌లో భాగంగా మంగళవారం వెస్టిండీస్ జట్టు ఆస్ట్రేలియాతో ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఆ మ్యాచ్ అనంతరం అంతర్జా తీయ క్రికెట్‌నుంచి పూర్తిగా వైదొలగ నున్నట్లు తెలిపాడు. తన రాజీనామా లేఖను ఐసిసికి, వెస్టిండీస్ క్రికెట్‌బోర్డుకు ట్విటర్ వేదికగా తెలిపాడు. ఈ సందర్భంగా 38ఏళ్ల బ్రేవో.. సుదీర్ఘ కెరీర్‌లో భాగంగా తాను కొంత ఒడిదుడుకులు ఎదుర్కొన్నా.. తనకు సహకరించిన క్రికెట్ బోర్డు, ఐసిసి, కరేబియన్ ప్రజలకు ట్విటర్‌లో కృతజ్ఞతలు తెలిపాడు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com